

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 15 • పేజీలు : 8 • మంగళవారం 15 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


- అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్..
- పెట్టుబడుల విషయంలో ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలవాలి
- నూతన పాలసీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ తీసుకువస్తాం
- ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలు తెస్తాం
- మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు
- డ్రాఫ్ట్ పాలసీలో ప్రోత్సాహకాలకు ప్రతిపాదనలు
- ఉద్యోగ కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం
- అందుకు అనుగుణంగా పాలసీల రూపకల్పన
- ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు అవసరం
- సిఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం



# ఎపికి పెట్టుబడులు రావాలి..!

## అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష

**అమరావతి,అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక):** సచివాలయంలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సమగ్ర మార్పులతో 7-8 శాఖల్లో నూతన పాలసీలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. మూడు నెలలుగా కొత్త పాలసీలపై అధికారులు సమగ్ర కసరత్తు చేశారు. ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల మిగతా 7లో

# పల్లెల్లో వెలుగులు నిండాలి

- పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ప్రారంభం.
- గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగలో పునాదిరాయి
- రాష్ట్రవ్యాప్తంగా 30 వేల అభివృద్ధి పనులకు శ్రీకారం
- కంకిపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- చంద్రబాబు అనుభవంతో అభివృద్ధికి అడుగులు
- చంద్రబాబు దిశా నిర్దేశంలో వడివడిగా పరుగులు
- గ్రామాల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించే ప్రయత్నం






**మచిలీపట్నం,అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):** పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామంలో లాంచనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,500 కోట్ల మిగతా 7లో

# బాణా సంచాపై ఢిల్లీ ప్రభుత్వం నిషేధం




**న్యూఢిల్లీ,అక్టోబరు 14 :** రానున్న శీతాకాలంలో వాయుకాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీపావళి పండుగ సందర్భంగా కాల్చే బాణాసంచాపై ఆప్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది.దీపావళి నేపథ్యంలో ఆన్‌లైన్ డెలివరీలతో సహా అన్ని రకాల బాణాసంచా అమ్మకాలు, నిల్వ, తయారీ, కాల్చడంపై ఢిల్లీ ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు మిగతా 7లో

# మోదీతో అతిషి భేటీ

## సిఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ,అక్టోబరు 14 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆమె ప్రధానిని కలుసు కున్నారు. సమావేశం ఎజెండా మిగతా 7లో

# ట్రంప్‌పై మరోమారు హత్యాయత్నం

## రెండు గన్‌లతో సంచరించిన వ్యక్తి అరెస్ట్



**న్యూయార్క్,అక్టోబరు 14 :** అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఇటీవల కాలిఫోర్నియాలోని కోచెల్లాలో నిర్వహించిన ట్రంప్ ర్యాలీ నిర్వహిస్తున్న మిగతా 7లో

# బంగాళాఖాతంలో అల్పపీడనం..



**అమరావతి,అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక):** అల్పపీడనం కారణంగా ఏపీ సర్కార్ అలెర్ట్ అయింది. వర్ష ప్రభావం ఉన్న జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు, మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు మిగతా 7లో

- ఎపిలో పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు
- వర్షాలతో నెల్లూరు అతలాకుతలం..
- ఎపిలో విద్యార్థులకు సెలవులు పొడిగింపు..!
- మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపి అలెర్ట్ చేయండి
- కంట్రోల్ రూమ్స్‌కు కాల్స్‌కు వెంటనే రెస్పాండ్ అవ్వాలి
- రానున్న 4 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం
- అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్




# మేం ఎపికి వెళ్లలేం..

- క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు
- తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్
- అధికారుల పిటిషన్లపై క్యాట్ నేడు విచారించే అవకాశం

7లో

# ముగిసిన మద్యం లాటరీ విధానం..



- కొన్ని ప్రాంతాల్లో జాతరను తలపించిన లాటరీ ప్రక్రియ..
- 24 గంటల్లో లైసెన్స్ ఫీజు చెల్లించాలనే నిబంధన విధింపు

**అమరావతి,అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంఇటీవల తీసుకొచ్చిన కొత్త మద్యం పాలసీకి అను గుణంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 3,396 మద్యం దుకాణాలకు రాష్ట్ర వ్యాప్తంగా 89,882 దరఖాస్తులు వచ్చాయి. కాగా మిగతా 7లో

# ఎపికి కేంద్రం శుభవార్త

- గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కేంద్రం భారీ నిధుల విడుదల
- 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం నిధుల విడుదల
- రాష్ట్రంలోని పంచాయతీల కోసం రూ.988.773 కోట్లు



**అమరావతి,అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక):** ఏపీకి కేంద్రం మరో భారీ శుభవార్త చెప్పింది. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన మిగతా 7లో

# ఎపిలో మద్యం షాపుల కేటాయింపు..

- చంద్రబాబు పారదర్శకత,నిష్పాక్షికతకు ఉదాహరణ
- కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు
- మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ
- ఎసి రూముల్లో కూర్చుని హెచ్చరిస్తే సరిపోతుందా...?
- సిఎం చంద్రబాబుపై వైఎస్ షర్మిల మండిపాటు..





**అమరావతి, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా లిక్కర్ షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మద్యం షాపులు కేటాయించే డ్రా నేడు ఉదయం నుండి కొనసాగింది.మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 3,396 మద్యం మిగతా 7లో




# నిబంధనలు పాటించాలి

- ఎక్సైజ్‌ను భ్రష్టు పట్టించిన జగన్ మద్యం విధానం
- సొంత బ్రాండ్లతో అడ్డగోలుగా దోపిడీ
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం..
- జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు

**అమరావతి,అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక):** గత ప్రభుత్వం మద్యం విధానాన్ని భ్రష్టుపట్టించిందని ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి మిగతా 7లో

# పొన్నవోలు పిటిషన్‌పై విచారణ



- పొన్నవోలుకు హైకోర్టులో చుక్కెదురు
- పొన్నవోలు వేసిన పిటిషన్ హైకోర్టు కొట్టివేత
- పొన్నవోలు భద్రత కల్పించాల్సిన అవసరం లేదు
- పొన్నవోలు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు జారీ

**అమరావతి,అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక):** మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. తనకు భద్రత కల్పించాలని పొన్నవోలు వేసిన పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది. తనకు ప్రాణభయం ఉందని.. భద్రత కల్పించాలని మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# విపత్తుల వెల్లువ

ప్రకృతి వైపరీత్యాలు ఈ సృష్టి ప్రారంభం నుంచి ఉన్నాయి.ఈ వైపరీత్యాలకు ఎంతో జీవరాశి మనుగడ కోల్పోయింది. లక్షల సంవత్సరాల ఈ పరిణామంలో భౌగోళిక స్వరూపాలు కూడా ఎన్నోసార్లు మార్పులకు గురయ్యాయి.మానవాళి మనుగడ ప్రారంభమైన నాటి నుంచి, బతుకుపయనంలో భాగంగా వలసలు జరుగుతూనే ఉన్నాయి.పల్లెలు,పట్టణాలు,నగరాలు అలా ఏర్పడినవే.మనిషికి - నీటికి ఉన్న సంబంధం విడదీయలేనిది.ఆధునిక నాగరికత,సంస్కృతి వేళ్లూనుకుంది నదీ పరీవాహక ప్రాంతాలలోనే. వాగులు,వంకలు,కాలువలు, చెరువులు,బావులు, తోటలు, అడవులు,నదులు,సముద్రాలు, కొండలు,కోనలు,గుట్టల దగ్గర జనావాసాలు ఏర్పడ్డాయి. నాగరికత అభివృద్ధి చెందే కొద్దీ పట్టణ,నగర నిర్మాణాలు ఊపందుకున్నాయి.చదువు, ఉద్యోగం,ఉపాధి కోసం పల్లెసీమల నుంచి పట్నవాసాలు పెరిగాయి. ఈ ప్రగతిలో భాగంగా పల్లెలు పట్టణాలుగా,పట్టణాలు, నగరాలుగా, నగరాలు, మహానగరాలుగా రూపాంతరం చెందాయి.జనాభా,జనసాంద్రత, వాహనాలు,పరిశ్రమలు, వ్యాపారాలు,విందు వినోద కేంద్రాలు,విద్యాలయాలు, కార్యాలయాలు అసంఖ్యాకంగా పెరిగాయి.సాంకేతికత పెరిగింది, అక్షరాస్యత పెరిగింది. మనిషి అవసరాలు పెరిగాయి.అవసరాల నుంచి ఆశ,అత్యాశ,దురాశలు కూడా గణనీయంగా పెరిగాయి. వీటికి తగ్గట్టుగా పట్టణ నిర్మాణ ప్రణాళికలు పెరగలేదు. ఆరోజు సుఖం తప్ప,రేపటి గురించి ఆలోచన లేదు.ఈ కారణాల వల్లనే, ఇలా వర్షాలు,తుపాన్లు,వరదలు వచ్చినప్పుడల్లా పాట్లు పెరుగుతున్నాయి తప్ప, తరగడం లేదు.అది హైదరాబాద్ వంటి మహానగరమైనా ఆంధ్రప్రదేశ్ లోని ఊర్లయినా తీరు ఒకటే. అవే కడగళ్ళు,అవే కన్నీళ్లు. ముంబయి,చెన్నై,హైదరాబాద్, విజయవాడ అన్ని చోట్ల ఇవే ఇబ్బందులు ఎదురవుతున్నాయి.నీళ్ల ప్రవాహంలో ఇళ్ళు,పొలాలు, పంటలు కొట్టుకుపోతున్నాయి. వాతావరణ శాస్త్రం,సాంకేతిక పరిజ్ఞానం, రవాణా, కమ్యూనికేషన్ పెరిగిన తర్వాత ప్రాణ నష్టం కొంత తగ్గింది కానీ,కష్ట నష్టాలు ఇసుమంత కూడా తగ్గక పోగా, పెరుగుతున్నాయి.దీనికి కారణాలు మానవ తప్పిదాలుగానే భావించాలి.కుంటలు,చెరువులు,బావులు,తోటలు,లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టడం, ఇబ్బడిముబ్బడిగా ఆవాసాలు పెరగడం వల్ల ఈ కష్టాలు ఎదురవుతున్నాయి.వీటన్నింటినీ ఆక్రమించి,దురాక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. 10మంది నివసించాల్సిన చోట 100మంది ఉంటున్నారు. మారుతున్న పట్టణస్వరూపం,పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటుచెయ్యడం లేదు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లోనూ ఇదే తంతు కొనసాగుతోంది.గృహ అవసరాల పేరుతో,రియల్ ఎస్టేట్ పేరుతో అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడం మొదలైన కారణాల వల్ల జలవిలయంలో మనిషి చిక్కుంటున్నాడు.విద్యుత్ ఘాతాలకు గురవుతున్నాడు. కరెంట్ పోయి కటికి చీకట్లో మగ్గుతున్నాడు.తప్పెవరిది ? వ్యక్తులదీ,వ్యవస్థలదేనని చెప్పాలి.గత టీ ఆర్ ఎస్ పాలనా కాలంలో తెలంగాణలో మిషన్ కాకతీయ అనే వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారు.చెరువుల పునరుద్ధరణ ఈ పథకంలోని ముఖ్యఉద్దేశ్యం.కొంతకాలం బాగానే నడిచింది.ఎందుకో!మళ్ళీ ఆగిపోయింది. ఈ పథకం అజరామరంగా సాగితే, ఒకప్పటి మంచి వాతావరణం మళ్ళీ వస్తుంది.ఆంధ్రప్రదేశ్ లో లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి.దాని మూల్యం ఇలా వరదలు వచ్చినప్పుడల్లా అనుభవిస్తున్నారు.ఏ ప్రాంతంలో నిర్మాణాలు ఎలా ఉండాలి అన్న విషయంలో ప్రభుత్వాలకు స్పష్టత పెరగాలి. ఎంత స్థలంలో ఇండిపెండెంట్ ఇళ్ళు ఉండాలి,ఎక్కడ అపార్ట్మెంట్లు నిర్మాణం చేపట్టాలనే అంశాల్లో ప్రామాణికత ఇంకా పాటించాల్సిన అవసరం ఉంది.అడ్డగోలుగా అనుమతులు ఇవ్వకుండా ఆచితూచి వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.ఆదాయం అవసరమే.అదే సమయంలో, భవిష్యత్తు ప్రణాళిక అంతకంటే ముఖ్యం.ప్రణాళికా విధానాల్లో సమూలమైన మార్పులు రావాలి.డ్రైనేజి వ్యవస్థ పెరగాలి.కుంటలు, చెరువులు,బావులు,తోటలు, లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వకూడదు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అక్రమనిర్మాణాలు చాలా వున్నాయి.వాటిపై దృష్టి సారించి కఠినమైన చర్యలు చేపట్టాలి.అకాల ప్రకృతి వైపరీత్యాలకు భూతాపం పెరుగుతూ ఉండడం ఒక కారణం.పర్యావరణ సమతుల్యతలు పాటిస్తే తప్ప ఈ విపత్తులు తగ్గుముఖం పట్టవు.ప్రపంచంలో భారీ విపత్తులకు గురవుతున్న దేశాలలో చైనా,అమెరికా తర్వాత భారతదేశం మూడవ స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి.ప్రకృతి వైపరీత్యాల్లో వరదలది 44శాతంగా గణాంకాలు సూచిస్తున్నాయి.భీభత్సమైన వరదల ప్రభావంలో భారతదేశం రెండవ స్థానంలో ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తుపానుల నుంచి రక్షించే శక్తి మడఅడవులకు ఉంది. అవి అంతరించి పోతున్నాయి.భారతదేశంలో మడఅడవులు విశాఖపట్నం,కాకినాడ ప్రాంతాల్లో ఎక్కువగా ఉండేవి.ఎర్రమట్టి దిబ్బలు కూడా ప్రకృతి వైపరీత్యాలకు రక్షణ కవచాలుగా నిలుస్తాయి.సునామీ వంటి భీభత్సాల నుంచి ముప్పు తగ్గించడంలో మడఅడవుల పాత్ర చాలా విశిష్టమైంది.మానవ వనరులు ఒక్కటే పెరిగితే సరిపోదు.సహజ వనరులు పెరగాలి.ముందుగా వీటిని కాపాడుకోవాలి.ఏ గ్రామం, పట్టణం,నగరం, మహానగరం అభివృద్ధి పరచినా ప్రణాళికా బద్ధంగా సాగాలి.ఎప్పుడో! సింధూ నాగరికత దశలోనే డ్రైనేజీ,నగర నిర్మాణం ఎంతో ప్రణాళికాబద్ధంగా జరిగాయని చరిత్ర పుస్తకాల్లో చదువుతున్నాం.నిన్న మొన్నటి నిజాం కూడా శాస్త్రీయమైన పద్ధతిలోనే నిర్మాణాలు చేపట్టారు.ప్రపంచంలో న్యూయార్క్, వాషింగ్ టన్ గొప్ప ప్రణాళికా నగరాలుగా చెబుతారు.భారతదేశంలో ఈ మధ్యనే ఏర్పడిన చండీగఢ్ కూడా నిర్మాణంలో ప్రామాణికతలు పాటించిన ప్రణాళికా బద్ధమైన నగరంగా అభివర్ణిస్తారు.నేటి అవసరాలు,భవిష్యత్ కష్టాలు బేరీజు వేసుకుంటూ, శాస్త్రీయ మార్గంలో జాగ్రత్తలు తీసుకుంటూ, అభివృద్ధి జరిగినప్పుడు, కనీసం భావితరాల వారికైనా ఈ కష్టనష్టాలు రాకుండా ఉంటాయి. ప్రపంచంలో ఉత్తమమైన పథకాలు, పద్ధతులను అనుసరించిన నగరాలు ,రాష్ట్రాలు,దేశాలను సందర్శించి, పరిశీలించి వాటిని ఆదర్శంగా తీసుకొని మన ప్రభుత్వాలు ముందుకు సాగాలి.

# విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం





విజయనగరం సిరిమానోత్సవం అతిపెద్ద వేడుక. సిరిమానోత్సవం రాష్ట్ర పండుగ. విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం... పైడితల్లి ఉత్సవాలకు తలమానికం. రెండున్నర శతాబ్దాలకు పైబడి నిరంతరాయంగా సిరిమానోత్సవం జరుగుతోంది. ఏటికేడాది పైడితల్లిని దర్శించువచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఉత్తరాంధ్రుల కల్పవల్లి, విజయనగరం ప్రజల ఇలవేలుపు శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు తలమానికం సిరిమానోత్సవం. ప్రధానంగా అక్టోబర్ 15న సిరిమానోత్సవం జరుపుకుంటారు.267 ఏళ్ల క్రితం విజయనగరం సంస్థానానికి నాటి రాజు పెద విజయరామరాజు చెల్లెల్నే పైడిమాంబగా చెబుతారు. తాను దేవతగా అవతరించానని, తన ప్రతిమ పెద్ద చెరువులో వెలసి ఉందని, ఆ విగ్రహాన్ని బయటకు తీసి ప్రతిష్ఠించి పూజలు చేయాలని చెప్పి అదృశ్యమయినట్టు, ఆ విగ్రహాన్ని బయటకు తీసి ఆ పెద్ద చెరువు ఒడ్డునే వనం గుడిగా ఆలయం నిర్మించి ప్రతిష్ఠించి పూజలు చేసినట్లు చరిత్ర చెపుతోంది. ప్రస్తుతం ఉన్న మూడు లాంతర్ల సెంటర్ దగ్గర మరో ఆలయం కట్టారు. దీనినే చదురుగుడి అంటారు. ఇలా పైడిమాంబ నిత్య పూజలు అందుకునే పైడితల్లిగా అవతరించారు. రెండు ఆలయాలైన వనంగుడి, చదురు గుడిలో ధ్వజ స్థంభాలుండవు. పైడితల్లి అమ్మవారు ధ్వజ స్థంభాన్నే సిరిమాను రూపంలో ప్రజల దగ్గరికి తీసుకుని వెళ్తారు. పైడి తల్లి పూజరిని అవహించి ప్రజలకు, రాజ కుటుంబీకులకు ఆశీర్వాదం అందిస్తారు.పైడితల్లి ఉత్తరాంధ్రుల కల్పవల్లిగా పూసపాటి రాజుల ఇలవేల్పుగా భాసిల్లుతోంది. పైడితల్లి అమ్మవారి దేవాలయం విజయనగరం మూడు లాంతర్లు కూడలి వద్ద 1757లో నిర్మించారు. 1758లో ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు నేటివరకూ సుమారు శతాబ్దాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. క్రీ.శ. 1757 ధాత నామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగళవారం నాడు విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు.ఆయనే అమ్మవారికి తొలి పూజారి అయ్యాడు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ కుటుంబానికి చెందినవారే వంశపారంపర్యంగా పూజారులుగా ఉంటున్నారు. ప్రస్తుత పూజారి బంటుపల్లి వెంకటరావు ఏడో తరంవాడు. ఈ పూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆశీర్వదిస్తారు.అమ్మవారుగా కొలవబడుతున్న పైడితల్లి విజయనగరం పూసపాటి రాజవంశీయులు పెద విజయరామరాజు చెల్లెలు. పసిప్రాయం నుండి అధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది. అన్న పొరుగు రాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమెను కలతపెట్టింది. బుస్సీ కుట్రకు లొంగిపోయిన విజయరామరాజు చెల్లెలి యుద్ధ నివారణ ప్రయత్నాల్ని లెక్కచేయలేదు. 1757 వరకు బొబ్బిలి, విజయనగరం రాజుల మధ్య స్నేహం కొనసాగింది. ఆ సమయంలో బొబ్బిలి రాజుగా రాజా గోపాలకృష్ణ రంగారావు, విజయనగరం రాజుగా పూసపాటి పెద విజయరామరాజు ఉండేవారు. ఈ రెండు రాజ్యాల సరిహద్దు వాగుల్లోని నీటి వాడకం విషయంలో వివాదం తలెత్తింది. అది యుద్ధానికి దారి తీసింది. అదే బొబ్బిలి యుద్ధం. ఆ యుద్ధంలో వెలమ వీరులు తమ పౌరుష ప్రతాపాల్ని పణంగా పెట్టి విజయమో వీర స్వర్గమో అన్నట్లు పోరాడారు. విజయం విజయరామరాజునే వరించింది. పెద విజయరామరాజు చెల్లెలు పైడిమాంబ మరణమే సిరిమానోత్సవానికి నాంది పలికినట్లుగా చెపుతారు. పైడిమాంబ చిన్నతనం నుంచి అమ్మవారి భక్తురాలు. యుద్ధం ఇరు వంశాలకు మంచిది కాదని అపాలని ఆమె చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. తన అన్న పెద విజయరామరాజును హతమార్చేందుకు జరుగుతున్న కుట్రను తెలియచేసేందుకు బయలుదేరిన పైడిమాంబకు తాంద్ర పాపారాయుని చేతిలో పెద విజయరామరాజు మరణించారనే వార్త తెలుస్తుంది.యుద్ధం ఆపేందుకు తాను చేసిన ప్రయత్నాలు వృధా కావడం, ఆ యుద్ధంలోనే తన సోదరుడు మరణించడం ఆమె తట్టుకోలేకపోతుంది. తన మరణంతోనైనా యుద్దానికి ముగింపు పలికి సామరస్యంగా ఉండాలని కోరుకుంటూతాను విగ్రహంగా మారిదేవిలో ఐక్యమైపోతున్నానని చెప్పి ఆమె పెద్దచెరువులో దూకి మరణిస్తుంది. ఇదే సిరిమానోత్సవం జరగడానికి కారణమైన తొలి సంఘటనగా భావిస్తారు. అప్పటినుండి ఆమెను అమ్మవారిగా కొలుస్తూ ప్రతి ఏటా ఘనంగా పూజలు



నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాన్ని తిలకిస్తే కోరిన కోర్కెలు ఈడేరుతాయని భక్తుల నమ్మకం. అందువల్లనే దూర ప్రాంతాల భక్తులు సైతం ఆ రోజున పట్టణానికి చేరుకుంటారు. సిరిమానోత్సవం రోజున ఆలయ పూజారిలోకి అమ్మవారు ప్రవేశించి ఊరేగుతారని భక్తుల నమ్మకం. సిరిమాను ఉత్సవంలో అమ్మవారిని దర్శించిన వారికి కోరిన కోర్కెలు తప్పక నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.సిరిమానోత్సవం ప్రధానంగా రైతుల పండుగ. రైతులు పాడిపంటలు బాగా ఉండాలని కోరుకుంటూ భూమి పూజ చేస్తుంటారు.ఉత్సవం ముగిసిన తర్వాత సిరిమానును చిన్నచిన్న ముక్కలుగా చేస్తారు. దానిని రైతులు తీసుకుని వాటిని ఇంట్లో ఉంచుకుని పూజలు చేస్తారు. కొందరు తమ పొలంలో పూజించే చోట ఉంచుతారు. అలాగే విత్తనాలతో పాటు పొలంలో వీటిని విసురుతారు. అలా చేస్తే మంచి పంటలు పండుతాయని నమ్మకం. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవాన్ని చూసేందుకు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీస్ ఘడ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా భక్తులు తరలి వస్తారు.ప్రధానంగా సోమ, మంగళవారం నాడు ప్రధాన ఘట్టాలైన తొలేళ్లు, సిరిమాను ఉత్సవాలు జరగనున్నాయి. లక్షల మంది భక్తులు వచ్చే ఈ ఉత్సవాల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. పైడితల్లి అమ్మవారి జాతర ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు శాఖ సమాయత్తమైంది. సిరిమానోత్సవ నిర్వహణకు 6 వేల మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించ నున్నారు. విజయనగరంలో కొలువైన ఉన్న శ్రీపైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పందిరిరాట ఉత్సవంతో అమ్మవారి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. 14న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం జరగగా, మంగళవారం (15న) నాడు ప్రధాన ఘట్టమైన సిరిమాను సంబరం జరగనుంది. సిరిమాను ఉత్సవం కోసం అవసరమైన చింతచెట్టును డెంకాడ మండలం జరజాపుపేటలో గుర్తించారు. ఈ చెట్టుకు శాస్త్రోత్తంగా పూజలు చేసి, విజయనగరం తీసు కొచ్చారు. ఇప్పటికే గుర్తించిన చెట్టును విజయనగరం హుకుం పేటలో సంప్రదాయబద్ధ రీతిలో సిరిమానుగా మలిచారు. అమ్మవారి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తొలెళ్లోత్సవం, సిరి మాను ఉత్సవం తర్వాత తెప్పోత్సవం జరగనుంది. చివరిగా అమ్మవారి ఉయ్యాలకంబాల ఉత్సవంలో ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలు ముగియనున్నాయి. పూసపాటిరాజుల ఆడపడుచు అయిన పైడితల్లి అమ్మవారి జాతరను ప్రతీ ఏడాది అంగ రంగవైభవంగా నిర్వహిస్తుంటారు. ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలైన పూసపాటి రాజవంశీయులు అమ్మవారికి సంప్రదా యబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

రామ కిష్టయ్య సంగన భట్ల

# కోనసీమ...



కోనసీమ ! మూడు వైపులా నీరు మధ్యలో గోదావరి డెల్టా ప్రాంతం !కోనసీమ డెల్టా చుట్టూ, రెండు వైపులా గోదావరి పాయలైన వృద్ధ గోదావరి, వశిష్ట గోదావరి, గౌతమి, నీలరేవు వున్నాయి. ఒక ప్రక్క సముద్రం ఉంది, రాజమండ్రి నగరాన్ని దాటిన తరువాత గోదావరి వృద్ధ గోదావరి, వశిష్ట గోదావరి పాయలుగా చీలుతుంది. వృద్ధ గోదావరి గౌతమి, నీలరేవుగా, వశిష్ట గోదావరి వశిష్ట, వైనతేయ గా చీలుతుంది. ఈ పాయలు బంగాళాఖాతం తీరంలో170 కి.మీ పొడవైన పరివాహక ప్రదేశాన్ని ఏర్పరుస్తాయి. దీనినే కోనసీమ ప్రాంతం అంటారు. కోనసీమలో అమలాపురం అతి పెద్ద పట్టణం. దీని తరువాత స్థాయిలో రాజోలు, రావులపాలెం, కొత్తపేట, ముమ్మిడివరం వున్నాయి.ఆంధ్రా పాలిట భూతలస్వర్గం ... 'కోనసీమ' ! కోనసీమ ప్రకృతి రమణీయకతకు చాలా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ప్రధాన వృత్తి వ్యవసాయం.కోనసీమ ప్రకృతి రమణీయకతకు చాలా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ప్రధాన వృత్తి వ్యవసాయం కోనసీమ తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి పరీవాహక ప్రాంతంలోని త్రిభుజాకార ప్రదేశం. పచ్చని తీవాచీ పరిచినట్లుంటే కోనసీమలో నదీ సంగమ ప్రదేశాలు, ఓడరేవులు, ఆహారాలు విశిష్టంగా ఆకర్షిస్తాయి. కోనసీమ నాలుగు వైపులా గోదావరి, బంగాళాఖాతాలు చుట్టుముట్టి ఉన్నాయి. కోనసీమ ప్రకృతి రమణీయకతకు చాలా ప్రసిద్ధి చెందింది.కోనసీమ పదం మూల (కోన) ప్రదేశం (సీమ) నుండి వచ్చింది. కోనసీమకు సరిహద్దులుగా ఉత్తరం వైపు గోదావరి పాయ అయిన గౌతమి, దక్షిణం వైపున వశిష్ట అనే గోదావరి పాయ ఉన్నాయి.ఇక్కడి ప్రధాన వృత్తి వ్యవసాయం. కోనసీమలో ఉన్న ప్రధాన ప్రదేశాలు అమలాపురం, రావులపాలెం, రాజోలు, ముమ్మిడివరం, ముక్తేశ్వరం, కొత్తపేట అంబాజీపేట. రాజమండ్రి కోనసీమకు పక్కనే పెద్ద నగరం. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కోనసీమ అందాలను, ఇక ఆలస్యం చేయకుండా కోనసీమ అందాలు తెలుసుకొందామా ..!

**కోనసీమఅందాలు??**

మాటలకందని అనుభూతులు, రహదారుల వెంట కాలువలు ,పచ్చని చెట్ల తోరణాలు ,అరటి గెలలు, కొబ్బరి తోటలు , మంచు తెరలు మనోహర దృశ్యాలు, రంగవల్లులు కోడిపందాలు ,అంతర్వేదిలో గోదావరి సాగరసంగమంలో పడవ ప్రయాణం మరపురాని ఒక మధురానుభవం. పచ్చని పంట పొలాలు... ఆకాశాన్ని తాకేలా పెరిగిన కొబ్బరిచెట్లు...పుష్కలమైన ప్రకృతి వనరులు. కనుచూపు మేరకు తనివితీరని రమణీయమైన ప్రకృతి సౌందర్యం. ఇవన్నీ కోనసీమ అందాలు.

**పంటపొలాలు??**

కోనసీమలో పండించని పంట ఉండదు. కోనసీమలో వరి తర్వాత ఎక్కువగా అరటిని పండిస్తారు. పలురకలైన కొబ్బరి మొదలు, అరటి, మామిడి, పనస, సపోటా, బత్తాయి ఇలా పలురకాలు కానవస్తాయి. ఇవేకాక అన్ని రకాల కూరగయలు, పూలమొక్కలు, లంక గ్రామప్రాంతాలలో విస్తారంగా పండిస్తారు.

**సంస్కృతి - సంప్రదాయాలు - పండుగలు ??**

కోనసీమ ప్రాంతం పురాతన ఆంధ్ర సంస్కృతీ - సాంప్రదాయాల నిలయం. ఇక్కడ ఇంకా అంతరించని కొన్ని ఆంధ్ర సాంప్రదాయాలు చూడవచ్చు. అతిధి, అభ్యాగతులను ఆదరించడం, పండుగలను, పబ్బాలను సాంప్రదాయానుసారంగా నిర్వహించడం ఇక్కడ గమనించవచ్చు. తెలుగు సంవత్సరాది ఉగాది, సంక్రాంతి కోనసీమలో అత్యంత ప్రజాదరణ పొందిన పండుగలు.

**పలకరింపులు**

కోనసీమ పలకరింపులు భలేగా ఉన్నాయి. చాలా సినిమాలలో గమనించే ఉంటారండీ ..! ఇక్కడి వారు కొత్తవారిని అండీ, ఆయ్ " అంటూ ఒక ప్రత్యేక శైలిలో ఆప్యాయంగా పలకరించడం చూడవచ్చు. సంప్రదాయ అమ్మాయిలను పెళ్లి చేసుకోవాలంటే కోనసీమ రాక తప్పదు. ఎవరు కనబడినా ఆప్యాయంగా పలకరించడం వారి సంస్కారం. ఎలా ఉన్నారో.. ఏం చేస్తున్నారో అని అడిగి తెలుసుకోవడం వారికి పుట్టుకతో వచ్చిన గుణం. చిన్నవారి నుంచి పెద్దవారి వరకు అందర్నీ గౌరవంగా, ఆప్యాయంగా పలకరించే సంస్కారం వారి సొంతం

**దేవాలయాలు ??**

కోనసీమ ప్రాంతంలో పర్యాటకులు ఎన్నో దేవాలయాలను చూడవచ్చు. వాటిలో ప్రధానమైనవి

1.మురమళ్ళలో గల శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి గుడి
2.ర్యాలీ లో గల జగన్మోహిని కేశవ స్వామి గుడి
3. ముక్తేశ్వరం లోని క్షణ ముక్తేశ్వరాలయం
4.పలివెల లోని శ్రీ ఉమాకొప్పు లింగేశ్వర ఆలయం
5.మందపల్లి లోని శనీశ్వర ఆలయం
6.అయినవిల్లిలోని విఘ్నేశ్వరస్వామి దేవాలయం
7. రాజోలు పట్టణ సమీపములో బి.సావరం(కస్తూరి వారి సావరం)

ఉమా సోమేశ్వర స్వామి క్షేత్రం ఇంకా అనేక దేవాలయాలు ఉన్నాయి

**రావులపాలెం**

రావులపాలెం కోనసీమ అరటిపండ్లమార్కెట్ కి ప్రధాన కేంద్రం. దీనిని కోనసీమకు ముఖద్వారం అని పిలుస్తారు.

**అమలాపురం**

అమలాపురం కోనసీమలో ప్రస్తుతం కోనసీమజిల్లా కేంద్రం కాకినాడకు 65 కి. మీ ల దూరంలో కలదు . అమలేశ్వరస్వామి, వెంకటేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, చంద్రమౌళీశ్వర స్వామి, అయ్యప్పస్వామి, చూడదగ్గవిగా ఉన్నాయి.

**కోనసీమవంటలు**

కోనసీమ వంటలు ఆహా ..! అనిపించకమానవు. అట్లు, మినపట్టు,పెసరెట్టు టిఫిన్ కు బాగుంటాయి. మధ్యాహ్నం లంచ్ కి పిక్కల్(చట్నీలు) లేకుండా ఇక్కడి వారి భోజనం పూర్తికాదు. ఇక్కడికి వెళితే పూతరేకులు తప్పక తినండి.

**గోదావరిఅందాలు**

గోదావరి నది పై వంతెనలు నిర్మించక ముందు ప్రజారవాణా అంతాకూడా లాంచీలు, పడవల మీదుగానే సాగిపోయేవి. ఇప్పటికీ వాటిని కొనసాగిస్తూనే ఉన్నారు. గోదావరి నదిలో సుమారు 10-20 నిమిషాల లాంచీ ప్రయాణం (కోనసీమ పరిసర ప్రాంతాలలో .. ) పర్యాటకులకు గొప్ప అనుభూతిని ఇస్తుంది.

**పాపికొండలప్రయాణం**

కోనసీమ నుండి పాపికొండల ప్రయాణం అనుభూతి వర్ణించలేనిది. బిజీ లైఫ్ నుండి రిలీఫ్ కాలావనుకొనేవారికి ఈ ప్రయాణం అనుకూలం.

**కోనసీమ పర్యాటకం**

కోనసీమ పర్యాటకం పర్యాటకులను ఆకర్శించటానికి ఎన్నోయాత్రలను అందిస్తున్నది. పాపికొండలు, మారేడుమిల్లి, మంగ్రోవ్ ఫారెస్ట్ ఇక్కడి సమీప అందాలు.ఇక్కడికి వెళ్ళటానికి టూర్ ప్యాకేజీలను, వసతి కై రిసార్ట్ లు అనేకం కలవు.

**సినిమాషూటింగ్లు**

కోనసీమ సినిమా షూటింగ్ లకు పెట్టింది పేరు. ఇప్పటివరకు ఇక్కడ ఎన్నో టాలీవూడ్ సినిమా లు చిత్రీకరించారు.

**కోనసీమచేరుకోవటంఎలా ?**

వాయు మార్గం : కోనసీమ చేరుకోవటానికి సమీపాన రాజమండ్రి ఎయిర్ పోర్ట్ కలదు.రైలు మార్గం : కోనసీమ పరిసరాల్లో రాజమండ్రి, కాకినాడ, కోటిపల్లి, గంగవరం, పాలకొల్లు, నరసాపూర్ రైల్వే స్టేషన్ లు కలవు.బస్సు / రోడ్డు మార్గం : హైదరాబాద్ నుండి కోనసీమలోని ప్రతి నగరానికీ బస్సు సర్వీసులు కలవు.

**రాజమండ్రి కోనసీమకు ప్రక్కనే కల పెద్ద నగరం.**

రాజమండ్రి కి రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల నుండి బస్సు సౌకర్యం కలదు. అక్కడి నుండి కోనసీమప్రాంతాలకు ఆర్డినరీ బస్సు సర్వీసుల ద్వారా చేరుకోవచ్చు.

# ఏజెంట్ల కమిషన్ తగ్గింపుపై ఏజెంట్లు నిరసనలు



**ఎమ్మిగనూరు. అక్టోబర్ 14 (ఆంధ్ర పత్రిక)** ఎల్ఐసి ఏజెంట్ల కమీషన్ తగ్గింపు పై ఎల్ఐసి కార్యలయం నందు సోమవారం ఏజెంట్ల సంఘం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి. జయన్న. వీరేష్. రమేష్ లు నిరసనలు వెల్లువెత్తారు. ఈ సందర్భంగా ఏజెంట్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి. జయన్న మాట్లాడుతూ ఎల్ఐసి ని నిర్వీర్యం చేయడానికి ఎల్ఐసి ఏజెంట్ల కమిషన్ తగ్గింపు చేశారని ఎద్దేవా చేశారు. ఎల్ఐసి యాజమాన్యం అక్టోబర్ ఒకటో తేదీ నుండి ఎల్ఐసి ఏజెంట్ల కమిషన్ తగ్గింపు, మినిమం ఎల్ఐసి పాలసీ లక్ష రూపాయల కనీస బీమా తీసివేయడం, 55 ఏళ్ల వయసు వారికి ఇచ్చే పాలసీలను 50 సంవత్సరాలకు కుదించడాని, పాలసీదారులు బెంబేలెత్తారు.ఎల్ఐసి ఆవిర్భవించిన 1956 నాటి ఏజెంట్లకు పాలసీ ప్రీమియంపై ఇచ్చే కమిషన్ రేట్లు తగ్గించడం శోచనీయమన్నారు. మానవ జీవన ప్రమాణాలు నేటికి ఎంతో పెరిగాయని, ధరల సూచి ప్రకారం కమిషన్లను పెంచాల్సింది పోయి తగ్గించడం అనాలోచితం నిర్ణయమన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇన్సూరెన్స్ తీసుకోవడానికి మినిమం పాలసీ రెండు లక్షల నిర్దేశించడం ద్వారా వారికి ఇన్సూరెన్స్ అందించలేరని, కరోనా తర్వాత ప్రజల జీవన ప్రమాణాలు దిగజారాయని కావున మినిమం పాలసీని ఒక లక్షగానిర్దేశించాలన్నారు. 55 సంవత్సరాల వయసు వారికి పాలసీలను అందుబాటులో తీసుకురావాలన్నారు , పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఏజెంట్ల కమిషన్ తగ్గించడం ద్వారా ఎల్ఐసి నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇన్సూరెన్స్ రెగ్యులేరిటి డెవలప్మెంట్ అథారిటీ( ఐ ఆర్ డి ఏ) అంట కాగుతుందని ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఏజెంట్ సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ యూనియన్ నాయకులు ఏజెంట్లు సత్య రెడ్డి సోమశేఖర్ రెడ్డి ప్రసాద్ అబ్దుల్ గఫూర్ ప్రభాకర్ హరినాథ్ గురు రాజ్ నారాయణ సూర్యకాంత్ రెడ్డి దేవేంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణ



**కడప అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):** సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రాష్ట్రవ్యా ప్తంగా5050మంది ఎస్సీ, ఎస్టి అభ్యర్థులకు ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల కోసం డీఎస్సీలోఇచ్చే ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకోవాలని కడప అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ అర్హత కలిగి ఉండి, వార్షిక ఆదాయం రూ2.50 లక్షల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈనెల 21వ తేదీ లోపు జ్ఞానభూమి వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవా లన్నారు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 27న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మెరిట్ లిస్టు ప్రకారం ఉచిత డీఎస్సీ శిక్షణ తీసుకునేందుకు ఎంపిక చేయబడతారన్నారు. మరిన్ని వివరాల కోసం www.jnanabhumi.ap.gov.in వెబ్ సైట్ ను సందర్శించాలన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

**పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశం**



**కడప అక్టోబర్ 14(ఆంధ్రపత్రిక):**ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.వికలాంగులు,వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ పునాదిరాయి

**జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్**



**వేంపల్లి అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్య క్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు,పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు. 13,326 గ్రామపంచాయతీల పరిధిలో 4,500 కోట్ల నిధులతో 30 వేల అభివృద్ధి పనులను పవన్ కళ్యాణ్ ప్రారంభించారని తెలిపారు .మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులలో ఈ పనులు చేపడతారని తెలిపారు. రాష్ట్రం లోని ప్రతి సమస్యలను త్వరితగ తిన పరిష్కరించే విధంగా అధికా రులు కూడా పనిచేయాలని ప్రతి గ్రామంలో ఈ పనులను అధికా రులు దృష్టికి తెచ్చి పనులు పూర్తి చేసుకోవాలని డాక్టర్ రవిశంకర్ తెలిపారు

## వన సంరక్షణ సమితి అధ్యక్షులుగా చెంబేటి గణేష్



**తొట్టంబేడు, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):**తొట్టంబేడు మండలంలోని కాసరం పంచాయతీలోని గొట్టుపూడి ఎస్టీ కాలనీలో సోమవారం సాయంత్రం అటవీ శాఖ డిఆర్ఓ ఆర్కే. రామకృష్ణ ఆధ్వర్యంలో వన సంరక్షణ సమితి సభ్యులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నూతనంగా వన సంరక్షణ సమితి అధ్యక్షులుగా చెంబేటి గణేష్ ను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఆర్కే రామకృష్ణ మాట్లాడుతూ అటవీ సంపదను ప్రతి ఒక్కరు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నీడనిచ్చే, భావితరాలకు భవిష్యత్తును ఇచ్చే చెట్లు నాటడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చెంచయ్య, బీట్ అధికారులు సుబ్రమణ్యం, రమణ, గ్రామ నాయకులు మహేష్ నాయుడు, టిడిపి నాయకులు రాపూరు దశరథ, శనగ వెంకట రమణయ్య , శనగ చిన్నయ్య, రాపూరు రవీంద్రయ్య, చెంబేటి వెంకటయ్య, చందమామల సుబ్రహ్మణ్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ వికసిత భారత్‌లో ఆకలి కేకలా...?

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి



**వేంపల్లి అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):** ఒక వైపు మోడీ వికసిత భారత్ అంటుంటే మరొకవైపు దేశం లో ఆకలి కేకలు వినిపించడం దురదృష్టం. 2024 సంవత్సరం ప్రపంచ ఆకలి సూచీలో(గ్లోబల్ హంగర్ ఇండెక్స్) 127 దేశాలలో భారత్ స్థానం 105. సీరియస్ కేటగిరి లో 45 దేశాలు వుంటే అందులో భారత్ వుంది. మన పొరుగు దేశాలైన బంగ్లా దేశ్,నేపాల్,శ్రీలంక మనకంటే మెరుగైన స్థానంలో వున్నాయి దేశం లో 13.7 శాతం మంది పోషకాహార లోపం తో వున్నారు.ఇది దేశానికి సిగ్గు చేటు.ఇప్పటికైనా వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్ అన్న గురజాడ సూక్తితో స్ఫూర్తిని పొంది దేశంలో ఆకలి కేకలు వినబడకుండా ,పోషకాహార లోపం లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోంది.కర్రల సమరం ఆటవికం విజయదశమి సందర్భంగా కర్నూల్ జిల్లా,హొళగుండ మండలం,దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఊరేగింపు సందర్భంగా కర్రల సమరం జరగడం,అది రక్తసిక్తం కావడం,95 మందికి గాయాలు కావడం,కొందరికి తలలు పగలడం శోచనీయం.జిల్లా ఏస్పీ,800 మంది పోలీసుల సమక్షంలో ఈ ఆటవిక క్రీడ జరగడం గర్హనీయం రాబోవు రోజుల్లో నైనా ఈ అనాగరిక,ఆటవిక ,అమానుష కార్యక్రమానికి ముగింపు వలికి ప్రశాంత వాతావరణంలో,ఆధ్యాత్మిక శోభతో మాల మల్లేశ్వర స్వామి ఊరేగింపు జరిగేటట్లు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.బుడ్డ శెనిగ విత్తనాల కొరత. రాష్ట్రంలో ప్రత్యేకించి రాయలసీమ ప్రకాశం జిల్లాల్లో రబీలో బుడ్డ సెనిగ ప్రధాన పంట. ఇప్పటికే రబీ సీజన్ ప్రారంభమయింది.బుడ్డ శెనిగ విత్తనాల కొరత తీవ్రంగా వుంది.ఒక్క కడప జిల్లాలోనే 82261 హెక్టార్లలో రబీలో బుడ్డ సెనిగ వేస్తారు.72386 క్వింటాళ్ల అవసరం. ప్రస్తుతానికి 3223 క్వింటాళ్ల మాత్రమే వచ్చాయి.పాత బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తేనే ఈ రబీకి బుడ్డ సెనిగ విత్తనాల సేకరించి సరఫరా చేస్తామని సరఫరాదారులు అంటున్నారు.ప్రభుత్వం వెంటనే విత్తన సరఫరాదారులకు పాత బకాయిలు చెల్లించి రబీలో బుడ్డ సెనిగ విత్తనాల కొరత లేకుండా చూడాలి.

## తుఫాన్ ప్రభావం వల్ల ప్రజల అప్రమత్తంగా ఉండండి పెన్నా నదిలోకి ఎవరు దిగవద్దు

**హెచ్చరిక జారీ చేసిన మండల ఎస్సై చిరంజీవి**

**సిద్ధవటం అక్టోబర్14 (ఆంధ్రపత్రిక):** తుఫాన్ సమయంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పెన్నా నదిలోకి ఎవరు దిగవద్దని మండల ఎస్సై చిరంజీవి తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆయన సోమవారంమాట్లాడుతూ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా లోతట్టు పల్లె ప్రాంతాల ప్రజలు పెన్నా నదిలోకి ఎవరి దిగవద్దని నదీ పరివాహ ప్రాంతాల్లో పెన్నా నదిలో సుడిగుండాలు గుంతలు ఎక్కువ ఉన్నాయని ప్రమాదాలు తెచ్చుకోవద్దని అతిక్రమించిన ఎడల చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరికలు జారీ చేశారు ఇటీవలే సిద్దవటం లోకాజ్వే వద్ద పెన్నా నదిలో దిగి మృత్యువాత పడ్డారని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు మండల పరిధిలోని జ్యోతి, వంతాటి వెలుగు పల్లి గాండ్లపాలెం ఆకుల వీధి ప్రజలు ఎగువ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడ్డాయి కనుక పెన్నా పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏదైనా సమస్య వస్తే మాకు వెంటనే సమాచారం తెలపాలని ఆయన తెలియజేశారు కొత్త వ్యక్తులు ఎవరైనా కూడా పెన్నా పరివాహ ప్రాంతాల్లో సంచరిస్తే మాకుతెలపాలని ఆయన అన్నారు

## బద్వేలు మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహ రెడ్డి పర్యవేక్షణలో అక్రమంగా నిర్మించిన మెట్లు తొలగింపు



**బద్వేలు అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక)** నెల్లూరు రోడ్డులోని శివాలయం దగ్గరకి వెళ్ళే ప్రధాన రహదారి నందు అక్రమంగా స్టెప్స్ రోడ్డు మీదికి కట్టడం గమనించిన కమీషనర్ తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను అదేశించారు.కమీషనర్ ఆదేశాల ప్రకారం పట్టణ ప్రణాళిక అధికారులు కమీషనర్ పర్యవేక్షణలో జేసీబీ తో ఆక్రమణ ద్వారా కట్టిన మెట్లను తొలగించడం జరిగింది.అక్కడే వున్న పాత సామగ్రికూడా రోడ్డుకు అడ్డంగా ఉండడంతో తొలగించమని దుకాణం యజమానికి పలు మార్లు సిబ్బంది తెలపగా స్పందన లేకపోవడంతో పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు పట్టణ ప్రణాళిక సిబ్బంది,ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## నూతనంగా నిర్మించిన మాతమ్మ ఆలయ కుంభాభిషేకానికి విచ్చేసిన కలవగుంట భరత్‌రెడ్డి



**తొట్టంబేడు ,అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):**.తొట్టంబేడు మండలంలోని కొండరాజులపల్లెలో నూతనంగా నిర్మించిన మాతమ్మ ఆలయంలో ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి సోమవారం విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామం చల్లగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని వేడుకున్నారు. మాతమ్మ ఆలయంలో మహాకుంభాభిషేకం పురస్కరించుకుని కలవగుంట భరత్ రెడ్డి సారె సమర్పించారు. సారె తీసుకెళ్లిన భరత్ రెడ్డికి కొండరాజులపల్లె వాసులు మంగళ వాయిద్యాలు, మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సాంప్రదాయాలతో అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందశారు. మాతమ్మ ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందించిన గుడి నిర్మాణానికి దోహద పడినందుకు కలవగుంట భరత్ రెడ్డిని ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించి కృతజ్ఞతలు తెలియచేశారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం పూర్తిగా ఉంటుందని ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ నాయుడు, వెంకటరామయ్య, వెంకటయ్య, హరి నాయుడు, పరుశురాం, రాము, నవీన్, సతీష్, గోపి, పవన్, రాజేష్ ,శరత్, శ్రీను,రాము, గ్రామస్తులు, భరత్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన లేపాక్షి ఆలయ చైర్మన్



**హిందూపురం, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక)** లేపాక్షి మండలం చోళసముద్రం గ్రామంలో ఆదివారం రాత్రి ఎరుకుల బాలు ఆకస్మికంగా గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ వాసి,లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ ఆయన స్వగ్రామం చోళసముద్రం వెళ్లి బాలు ఇద్దరు భార్య లు, నాలుగురు పిల్లలు ఉన్న విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సాయంగా రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదే విదంగా చోళసముద్రం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన హరిజన రామాంజినప్ప అనే వ్యక్తి గత కొద్ది రోజులు క్రితం చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన భార్య అనిత వారి పిల్లలకు రూ.5వేలు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. సొంత గ్రామంలో పేదలకు అండగా, భరోసాగా ఉండడంతో గ్రామ పెద్దలు,పేద ప్రజలు అందరూ రమానందన్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జయప్ప, దుర్గా నాని,ఆయన మిత్రమండలి సభ్యులు చెన్నకృష్ణ, గంగరాజు, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## కడప ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే ఆర్ మాధవిరెడ్డి



**కడప అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):**కడప నగర ప్రజలకు సేవచేయడమే తమ లక్ష్యమని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి అన్నారు సోమవారం బికేఎం వీధికి చెందిన వంకదారి రాము తన మిత్ర బృందంతో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే మాధవిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా ఉన్నారని చెప్పారు తమకు రాజకీయ కుటుంబ నేపథ్యం ఉందని దాంతో కడప ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047 స్ఫూర్తితో యువకులంతా తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారని రాము మిత్ర బృందాన్ని ఆమె అభినందించారు. అనంతరం శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు ఎక్కువగా జరిగాయని వాటిపై దృష్టి సారించి వారందరికీ న్యాయం చేస్తామని చెప్పారు టిడిపిలో చేరిన వంకదారి రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2040 తోపాటు తమ ఎమ్మెల్యే కడప రెడ్డెమ్మ ఆర్. మాధవిరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి టిడిపిలో చేరినట్లు తెలిపారు చేరిన వారిలో కుంచం రామ్మూర్తి, రమేష్, సాయి కృష్ణ,మేడా నరసింహ, కత్తి బద్రి తదితరులు ఉన్నారు

## తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ**



**సిద్ధవటం అక్టోబర్14 (ఆంధ్రపత్రిక):** రాజంపేట నియోజకవర్గ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో తీవ్రమైన పెను గాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు సిద్ధవటం మండలం భాకరాపేట సమీపన సోమవారం రైల్వే కోడూరు వెళ్తూ మార్గమధ్యంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లాకు తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా ప్రజలు ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ సమయంలో తీవ్రమైన పెను గాలులు వీచే అవకాశం ఉందని మరియు పిడుగులు పడే ప్రమాదం ఉందని కాబట్టి పశువులకాపరులు,రైతులు మరియు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా ముఖ్యంగా చెట్ల క్రింద మరియు విద్యుత్ స్తంభాల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటూ జాగ్రత్త వహించాలని ఆయన తెలియజేశారు పెన్నా నది తీర ప్రాంత ప్రజలు మరియు మత్స్యకారులు ఈ సమయంలో చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండి జాగ్రత్త తీసుకోవాలని ఆయన రాజంపేట నియోజకవర్గంలో ఉన్న జనసైనికులు మరియు కూటమి నేతలు ఏదైనా తుఫాన్ ఆపద వస్తే బాధితులకు అండగా నిలబడాలని ఆయన అన్నారు

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే అట్లూరు ఎస్.ఐ రామకృష్ణ హెచ్చరిక



**అట్లూరు అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుకు వెళ్లడం తప్పదని అట్లూరు ఎస్సై రామకృష్ణ అన్నారు. స్థానిక కొండూరు పోలీస్ స్టేషన్ బద్వేలు కడప ప్రధాన రహదారిలో సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీచేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీనివల్ల ఏ తప్పు చేయని ఎదుటి వ్యక్తులు ప్రాణాల పోతున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ఎక్కువ వేగంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయన్నారు.దీనివల్ల ఎన్నో కుటుంబాల్లో విషాదాలు నెలకొంటున్నాయన్నారు.వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని అలాగే తలకు హెల్మెట్ ధరించాలని కారు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని, లైసెన్స్ లేనివాహనాలకు అపరాధ రుసుములు విధించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ పుల్లయ్య, సిబ్బంది భాస్కర్ శ్రీను సుబ్బయ్య పాల్గొన్నారు.

## శిధిలావస్థలో ఉన్న వేప చెట్టు తొలగింపునుకు ప్రయత్నాలు



**తొట్టంబేడు,అక్టోబర్ 14 (ఆంధ్ర పత్రిక):** తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ ,కొత్త కన్నలి బీసీ కాలనీలో ప్రమాదకరంగా శిథిలావస్థలో ఉన్న వేప చెట్టును తొలగించాలని గ్రామస్తులు అధికారులకు విన్నవించారు. తక్షణమే స్పందించిన ఎంపీడీవో సురేంద్రనాథ్, ఈ ఓపిఆర్డి త రుణాక్షి రెడ్డి, పంచాయతీ సెక్రటరీ నరేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్ లు శిధిలావస్థలో ఉన్న వేప చెట్టును పరిశీలించారు. వెంటనే చెట్టును తొలగించి ప్రమాదం జరగకుండా చూడాలని పంచాయతీ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు.

## బాధిత మహిళలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి



**హిందూపురం, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక)** చిలమత్తూరు మండలం నల్లబొమ్మినపల్లి గ్రామ సమీపంలో( గ్యాంగ్ రేప్)అత్యాచారానికి గురై హిందూపురం ప్రభుత్వఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు మహిళలను సిపిఎం మహిళా నాయకురాలు పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు అధికారుల అనుమతితో జిల్లా సిపిఎం శ్రామిక మహిళ కన్వీనర్ దిల్షాద్ బేగం, అంగన్వాడి వర్కర్ల అసోసియేషన్ కార్యదర్శి లావణ్య తదితర మహిళలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్యాంగ్ రేప్ బాధిత మహిళలను పరమర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షిస్తూ బాధిత మహిళలకు భద్రత,ఆరోగ్యంతో పాటు అన్ని విధాల ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దిల్షాద్ బేగం మాట్లాడుతూ ఉపాధి కోసం కర్ణాటక ప్రాంతం నుండి వలస వచ్చి చిలమత్తూరు మండలం నల్లబొమ్మినపల్లి గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న పేపర్ ఫ్యాక్టరీకి వాచ్మెన్ గా ఉన్న కుటుంబంలో ఇలాంటి దారుణ సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం చట్టపరంగా నిందితులకు కఠిన శిక్ష విధిస్తూ జరుగుబోవు రోజుల్లోఇలాంటి సంఘటనలు జరగకుండా మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళల ఆరోగ్య ,భద్రత, వారి జీవనోపాధికి అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాల వల్ల ఇలాంటి దుర్ఘటన సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం ఇంతియాజ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటేష్, అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ, టౌన్ నాయకులు నసిందాస్, నాజియా, సరస్వతి, రమణమ్మ, గంగమ్మ, షకీలామ్మ, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మరియు సంక్షేమం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యం

**పల్లె పండుగ అనే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి**





**కర్నూలు అక్టోబర్ 14(ఆంధ్రపత్రిక):** కౌతాళం మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గారిని అడిగి 2.5.కోట్లు శాంక్షన్ చేయించిన ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు చూడి ఉలిగయ్య గారు అన్నారు.మరి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100.రోజుల్లోనే మంచి ప్రభుత్వం అనిపించుకొని గ్రామలలో పండుగ వాతావరాణాన్ని సృష్టించిందని అడివప్ప గౌడ్ అన్నారు. కౌతాళం మండలం కౌతాళం టౌన్ పోదలకుంట కాత్రికి మూడు గ్రామాలలో పల్లె పండుగ అనే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి గారు మండల సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య గారు క్లస్టర్ ఇంచార్జి అడివప్ప గౌడ్ ఎంపిడివో సుబ్బరాజు ఎమ్మార్వో మల్లికార్జున ఏపీవో పాల్గొని కొత్తగా శాంక్షన్ అయినా రోడ్లను శంకుస్థాపన చేశారు.అనంతరం రాఘవేంద్ర రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్క కౌతాళం మండలనికే కేవలం సిమెంట్ రోడ్లకు రెండున్నర కోట్లు ఇచ్చిన ఘనత ఒక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు మంచి చేయాలని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు తీసుకున్న నిర్ణయం ఈ ప్రగతికి అండగా పల్లెలకు పండుగ గత వైసీపీ పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లో ఇప్పుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం అంటూ మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన రామాంజనేయులు సౌద్రి బసవరాజు చూడి శివ టౌన్ నాయకులు గిరి ముకన్నా కాత్రికి చంద్ర సురేష్ చిన్న వలి కృష్ణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు



**దేవనకొండ అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** ప్రతి గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడు ఉందని ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆలూ ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్పలు తెలిపారు. దేవనకొండ మండల కేంద్రంలో పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డిఓఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ జనసేన ఆలూరి ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పట్టణానికి పల్లెటూర్లు పట్టుకొమ్మలాంటివి నారా చంద్రబాబు నాయుడు బహుత్తర కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెలు అభివృద్ధి చెందుతాయని వారి ఆదేశాల మేరకే పల్లె పండుగ కార్యక్రమాన్ని వారం రోజులుగా వారోత్సవాలు చేపడతామని వారు తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో సిసి రోడ్ ఏర్పాటుకు మండలంలో 30 లక్షల నిధులు సీసీ రోడ్ల కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఈ పల్లె పండుగ ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోకొరవడిన సమస్యలను మనకు ప్రజల దృష్టికి తీసుకొస్తారని వాటికి వైస్సార్సీపీ సర్పంచులు పంచాయతీ తీర్మాణం ఇవ్వకుండా మోరాయించడం సమంజసం కాదని వారు హితవు పలికారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పని చేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గత మీ ప్రభుత్వం లో గ్రామంలో ఎక్కడా కూడా గంపేడు ఇసుక సిమెంటు వేయలేదని గ్రామాల్లో సి సి రోడ్లు లేక ప్రజలు నా నా అవస్థలుపడుతున్నారని ప్రజలు ఇది గమనించగలరని కానీ మా కూటమి ప్రభుత్వం పల్లెటూర్లు ప్రగతి సాధించాదానికే పల్లె పండుగ కార్యక్రమం చేపట్టమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు,మండల అభివృద్ధి అధికారి గౌరీ దేవి, ప పంచాయతీరాజ్ ఏడి, దేవనకొండ సర్పంచి భర్త మాల బండ్లయ్య టిడిపి మండల నాయకులు మలకన్నా బండి గింజల రంగన్న ఈదుల దేవరబండ సుభాను, టైలర్ రాజా సాహెబ్, సుభాను బిజెపి మండల కన్వీనర్ రవి, బుల్లెద్దుల కిరణ్ కుమార్, జనసేన నాయకులు నంద, ఆంటోనీ, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్, గుండ్లకొండ నీలకంఠ గౌడ్, బాలకృష్ణ వార్డ్ మెంబర్లు నరసన్న పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తుఫాను నేపథ్యంలో రెవెన్యూ డివిజన్ల వారీగా కంట్రోల్ రూమ్ నెంబర్లు ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**



**కడప అక్టోబర్14 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర వ్యాప్తంగా తుఫాను కారణంగా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉండడంతో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని.. భారీవర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని ఆయా రెవెన్యూ డివిజన్ల కంట్రోల్ రూమ్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చున్నారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562-246344 ఆర్డీవో కార్యాలయం, కడప : 89854 29256 ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు 9618804882ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : ౦917013323862 ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 85200 82425బీ 95422 99885 లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని, టామ్ టామ్ లేదా మైకుల ద్వారా (పబ్లిక్ అడ్రస్ సిస్టం ) ద్వారా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాలని ఆర్డీవోలు, తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశించారు. అనుకోని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ముందు జాగ్రత్తగా అనువైన ఆశ్రయ కేంద్రాల (షెల్టర్స్) ను గుర్తించాలన్నారు.మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ (అగ్నిమాపక) తదితర శాఖల అధికారులు, వారి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే అధికారులు అందరూ జిల్లా కేంద్రం / వారు పనిచేసే స్థానంలోనే అందుబాటులో ఉండాలన్నారు.విద్యుత్తుకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలువర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు..తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు.తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను.పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు..బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి.కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదుచిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు..గాలి ,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను.వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి జేఎల్ఎం ఏ ఎల్ ఎం ఎల్ ఎం లేదా ఏ.ఇ దృష్టికి తీసుకెల్లాలి.తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గూడూరు గాంధీ నగర్‌లో దారుణం

**– అత్త మామలపై అల్లుడు దాడి**



**గూడూరు అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** గూడూరు పట్టణంలోని గాంధీ నగర్ ప్రాంతంలోని ఇందిరమ్మ కాలనీలోని దారుణం చోటుచేసుకుంది.గూడూరు రెండో పట్టణ పోలీస్ లు కథనం మేరకు ఆర్థిక లావాదేవీల విషయంలో వివాదం ఏర్పడడంతో పిల్లని ఇచ్చిన అత్త మామలపై అల్లుడు సుబ్రహ్మణ్యం అతని బంధువులతో కలసి దాడికి పాల్పడ్డాడు..ఈ దాడిలో కృష్ణయ్య. ధనమ్మలు తీవ్రంగా గాయపడ్డారు.. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అనంతరం ఘటన స్థలన్ని చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## సోమల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సి.ఐ



**సోమల. అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) ;** చౌడేపల్లి పరిధిలోగల సోమల మండల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్.ఈ క్రమంలో ఆయన స్టేషన్ లో రికార్డులు ను తనిఖీలు నిర్వహించారు.అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు రాబోవు రెండు రోజుల లోవస్తున్న తుఫాన్ కారణం గా ప్రజలు కు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు .అలాగే ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్. ఐ .శివ శంకర్ మరియు సిబ్బందికి సూచించారు.

## సొంతనిధులతో రోడ్లపై గుంతలు పూడ్చి వేత

**చింతల గెని నర్సారెడ్డి**



**కర్నూలు అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** కోసిగి మండల కేంద్రమైన కోసిగిలో గుంతల ఏర్పడిన ప్రధాన రోడ్డు ను సొంత నిధులు వెచ్చించి 50.ట్రిప్పులు గరుసుతో టీడీపీ కోసిగి టౌన్ ప్రెసిడెంట్ చింతల గెని నర్సారెడ్డి పూడి పించడం జరిగింది.మరి గతంలో కురిసిన వర్షాలకు కోసిగిలో పలు చోట్ల రోడ్డు పాడైపోయిన విషయం అందరికి తెలిసిందే గేటు దగ్గర గేటు అవతల పెట్రోల్ బంక్ దగ్గర అంబేద్కర్ విగ్రహం దగ్గర పెద్ద పెద్ద గుంతలు పడి వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉండేది మరి చాలామంది వాహన దారులు కిందపడ్డ సందర్భలు కూడా ఉన్నాయి.ఈ నేపథ్యంలో నర్సారెడ్డి మంచి మనస్సు తో సొంత నిధులు వెచ్చించి గుంతలు పూడి పించడం అభినందన నీయమని పలువురు అంటున్నారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి ని పలువురు అభినందించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ఖాజీపేటఅక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రమైన ఖాజీపేట లోని మూలవారి పల్లె గ్రామానికి చెందిన మల్లెల.బాల గంగయ్య తండ్రి గంగయ్య 40 సంవత్సరాలు వయసుగల వ్యక్తి 12-10 -2024 తారీకున రాత్రి పది గంటల సమయంలో తన ఇంటి వెనుక వైపు వెళ్లి మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగడంతో కడప పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారని 13-10-2024వ తేదీన రాత్రి రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మల్లెల.బాలగంగయ్య మృతి చెందారని సోమవారం రోజు మృతుడు తండ్రి గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖాజీపేట పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## లక్కీడ్రాలో లిక్కర్ టెండర్ దక్కించుకున్న రామచంద్రారెడ్డి



**అమడగూరు,అక్టోబర్,14.(ఆంధ్రపత్రిక):** కొత్త మద్యం విధానం అమలులో భాగంగా కొత్త లిక్కర్ దుకాణాల కేటాయింపు జరుగుతున్న వేళ జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని సాయి ఆరామంలో సోమవారం జరిగిన లిక్కర్ షాపులకు సంబంధించిన లక్కీ డ్రా లాటరీలో మండలానికి చెందిన రామచంద్ర రెడ్డి (రామలాల్)కి అదృష్టం వరించింది. రామచంద్రారెడ్డికి డ్రాలో అమడగూరు మండలానికి షాపు నంబర్ 77 దక్కడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా ఎల్లమ్మ ధ్వజస్తంభం ప్రతిష్టాపన



**కల్లూరు, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పులిచెర్లలో జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ మాజీ చైర్మన్ గోటూరు మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గోటూరు వంశస్తుల ఇలవేల్పు దేవత ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం ధ్వజస్తంభం ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం మురళీ మోహన్ రెడ్డి దంపతులు కోడి స్తంభానికి తొలి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో హెూమం నిర్వహించారు .అనంతరం వేదమంత్రాలతో ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టాపన చేశారు. గోటూరి వంశస్థులు పూజలు చేశారు. ఇంటి ఇలవేల్పు ఆలయం నిర్మించడం పూర్వ జన్మ సుకృతమని మురళీమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోటూరు వంశస్థులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పంట పొలాలపై ఏనుగుల బీభత్సం




**కల్లూరు, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలంలోని పలు గ్రామాల్లో గత వారం రోజులుగా ఏనుగులు పంట పొలాలపై విరుచుకుపడుతున్నాయి. మండల పరిధిలోని బోడి రెడ్డి గారి పల్లి, పాత పేట, కల్లూరు, పాళెం, దేవళంపేట, కొమ్మిరెడ్డి గారి పల్లి, తదితర ప్రాంతాల్లో రాత్రివేళ ఏనుగులు పంట పొలాలపై దాడులు చేసి పంటలు తీవ్రంగా నష్ట పరుస్తున్నాయి ఏనుగుల దాడిలో వరి పంట టమాటా మామిడి పంట ను ధ్వంసం చేస్తున్నాయి. అదే విధంగా పంట సాగు కోసం వేసిన బోర్లు డ్రిప్ పైపులు తొక్కి వేస్తున్నాయి. ఏనుగులు గుంపుగా పంటలపై దాడులు చేస్తున్నడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో పంటల సాగు చేస్తున్నారు. పంటలు చేతికందే సమయంలో ఏనుగులు దాడులు చేయడంతో పెట్టుబడులు కూడా రాక అష్ట కష్టాలు పడుతున్నారు. నష్టపోయిన పంటలను పులిచెర్ల తాసిల్దార్ జయసింహ కల్లూరు సిఐ సూర్యనారాయణ అటవీ శాఖ సిబ్బంది మున్నా,మహమ్మద్ పరిశీలించారు. అటవీ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ఏనుగుల భారీ నుంచి పంటలను రక్షించాలని రైతులు కోరుతున్నారు.

**పీలేరు ప్రొహిబిషన్ – ఎక్సైజ్ పరిధిలోని**

## మద్యం దుకాణాల ఎంపిక

**పీలేరు, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం పీలేరు షాపులు అన్నమయ్య జిల్లాకు సంబంధించిన మద్యం దుకాణాల ఎంపిక చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాయచోటి లోని చిత్తూరు రోడ్ లో ఉన్న లయ గార్డెన్స్, పుష్యమి గ్రూప్ ఆఫ్ ఫంక్షన్ హాల్లో లాటరీ ద్వారా ఎంపిక కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా పీలేరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పరిధిలోని 11 మద్యం షాపులు లాటరీ ద్వారా ఎంపిక చేయడమైనది పీలేరు ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకట సుబ్బారెడ్డి తెలిపారు .పీలేరు మండలం 6 మద్యం షాపులకు గాను సన్నపు రెడ్డి సుజాత రెండు షాపులకు, చిన్న రెడ్డప్ప, ఏ.అమర్నాథ్ రెడ్డి, కె.శ్రీనాథ్ రెడ్డి, నారే శశి భూషణ్ రెడ్డి లకు ఒక్కొక్క షాప్ కు ఎంపిక చేయడమైనది. కలకడ మండలానికి సంబంధించి రెండు షాపులకు వంగిమల్ల శ్రీనివాసరెడ్డి కొమ్మినేని వెంకటరమణ మరియు కంభం వారి పల్లి మండలానికి సంబంధించి పల్లేరు మణి చంద్ర కు కేటాయించడం జరిగిందని సీఐ తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి... తనూజ రెడ్డి




**పీలేరు, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజ కవర్గం పీలేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని పీలేరు నియోజ కవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజ రెడ్డి మహిళలతో సమావేశమయ్యారు. తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తామని నల్లారి తనూజ రెడ్డి అన్నారు. కొంతమంది మహిళలు వీధి లైట్లు, రోడ్లు మరమ్మతులు పంచాయతీ కాలువలు సిసి రోడ్లు,త్రాగునీటి సమస్యతో పాటు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఆమె సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రతి సమస్యకు పరిష్కర మార్గం చూపుతామని హామీ ఇచ్చారు

## పల్లె పండుగలతో గ్రామాలు అభివృద్ధి

**– గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్**



**గూడూరు అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) :** పల్లె పండుగ – ప్రగతికి అండగా కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . గూడూరు మండల పరిధిలోని కొండగుంట గ్రామంలో సిసి డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని వెంకటేసు పల్లెల్లో 10 లక్షలు నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్.డి. ఏ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించింది ఈ క్రమంలో గత ఆగస్టు నెలలో గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నిర్ణయించడం జరిగింది . గ్రామ సభల్లో ఎంపిక చేసిన అభివృద్ధి పనులను పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమాలు స్థానిక ఎమ్మెల్యేల ద్వారా సోమవారం ప్రారంభించారు . అక్టోబర్ 14వ తేదీ నుండి పల్లె పండుగ – ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాలు రాష్ట్రంలో ప్రారంభించారు . స్థానిక ఎమ్మెల్యే వారోత్సవాల్లో భాగంగా ప్రతి మండల పరిధిలో మూడు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా ప్రారంభించే విధంగా కార్యక్రమం రూపొందించారు . ఈ క్రమంలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ గూడూరు మండల పరిధిలోని కొండగుంట గ్రామంలో అరుంధతి వాడలో పది లక్షల రూపాయల నిధులతో సీసీ డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామసభలు ద్వారా ఎంపిక చేసిన పనులను ప్రారంభించి నిర్ణయిత గడువులోగా వాటిని పూర్తి చేసే విధంగా పల్లె పండుగ కార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలిపారు. . ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు . తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అవసరమైన వారు గూడూరు ఎమ్మెల్యే కార్యాలయాన్ని , స్థానిక నాయకులను సంప్రదించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ పరిధిలో 109 దరఖాస్తులు ముగిసిన మద్యం పాలసీ టెండర్లు



సిద్ధవటం ఆగస్టు 14 (ఆంధ్రపత్రిక) రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ద్వారా సిద్ధవటం ఎక్సైజ్ పరిధిలో109 దరఖాస్తులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రూ. 2,18,00,000 ( లక్షలు)ఆదాయం వచ్చిందని సిద్ధవటం ఎక్సైజ్ పరిధిలో 8 మద్యం షాపులు ఉండగా సిద్ధవటం (5) ఒంటిమిట్ట(2),అట్లూరు(1) లక్కీ డ్రా ద్వారా నూతన మద్యం పాలసీ ద్వారా బ్రాందీ షాపులు దక్కించుకున్నారని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. నూతన మద్యం షాపులు దక్కించుకున్న యజమానులకు లైసెన్సులు జారీ చేస్తున్నామని అన్నారు.

# వాహనదారులు వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## అర్బన్ ఎస్ఐ సత్య నారాయణ



బద్వేలు అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక): బద్వేలు అర్బన్ ఎస్సై మాడిశెట్టి సత్యనారాయణ తమ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు, అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల పైన తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలపరాదని పలువురికి సూచించారు. అనంతరం వాహనాల తనిఖీలో డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలు సంబంధించిన రికార్డులు సరిగా లేని వారికి జరిమానా విధించారు. వాహనదారులు వర్షాకాలంలో అతివేగాన్ని తగ్గించి నిదానంగా వెళ్లాలన్నారు. అలాగే మొబైల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమనీ సూచించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు పోలీసు నిబంధనలు పాటిస్తూ వాహనాలునడపాలని చట్టాలు ఉల్లంఘిస్తే చర్యలు అర్బన్ ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గోకులం షెడ్డుకు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు



దేవనకొండ అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక)దేవనకొండ మండల కేంద్రంలో గోకులం షెడ్డు కు శంకుస్థాపన చేయడానికి టిడిపి ఆలూరి ఇంచార్జి వీరభద్ర గౌడ్, జనసేన ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గోకులం షెడ్డు ఏర్పాటుకు చేసుకోవడానికి అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకంను వారు తెలిపారు మండలంలో 80 మంది దరఖాస్తులు చేసుకున్నారని వాటిలో 40 మందికి మంజూరు అయ్యాయన్ని మిగతా వారికి దశలవారీగా మంజూరు చేస్తామని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం గోకుల షెడ్ ద్వారా 90 శాతం సబ్సిడీ పొంది లబ్ధి చేకూరుతుందని వారికి ఆర్థికంగా నిలబడతారని అంతేకాకుండా పశువులు గొర్రెలు మేకలు వారి కుటుంబం కూడా ఆర్థిక పురోగతి అభివృద్ధి చెందుతారని కూటమి ప్రభుత్వం సంపదను సృష్టించి రాష్ట్రాన్ని పురోగతి సాధించడమే ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గౌరీదేవి ఏ పి డి పకీరప్ప,ఏపీవో కృష్ణమూర్తి, టిడిపి నాయకులు బండి గింజల రంగన్న మలకన్న రాజా సాహెబ్ సర్పంచ్ భర్త బండ్లయ్య టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలకు ప్రగతి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం.

**కూటమి వచ్చాకే గ్రామాలకు మళ్లీ కళ వచ్చింది.**

**జడివానలో పల్లె పండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**



కొత్తచెరువు,అక్టోబర్,14.(ఆంధ్రపత్రిక): పల్లెలకు ప్రగతి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం,పల్లెల అభివృద్ధికి అభివృద్ధి బాటలు వేస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొత్తచెరువు మండల కేంద్రంలో జడివానలోనే తడుస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సింధూర రెడ్డి శ్రీకారం చుట్టారు. కొత్తచెరువు మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి రూ. 3 కోట్ల 30 లక్షలతో మంజూరైన అభివృద్ధి నిర్మాణ పనులకు కొత్తచెరువు మండల కేంద్రంలో,లోచర్ల పంచాయతీలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆధ్వర్యంలో టెంకాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం బాటలు వేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఎన్నడు లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 30వేల పనులకు సుమారు 4500 కోట్లతో అభివృద్ధి పనులు కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 20 కోట్లకు పైగా నిధులతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈరోజు కొత్తచెరువు మండలంలో మూడు కోట్ల 30 లక్షలతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాల్లో ఒక అభివృద్ధి పని జరగలేదని పేర్కొన్నారు. జగన్ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఎద్దేవా చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు,పారిశుధ్యం వీధిలైట్లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆమె వెల్లడించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధికి బీజం పడిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ఎక్కడా నయా పైసా అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. ఇక గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల టిడిపి,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంటు రోడ్లు సైడు కాలువలు పటిష్టంగా వేయాలి: మంత్రి గొట్టిపాటి





సంతమాగులూరు అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) సిమెంటు రోడ్లను మరియు సైడ్ కాలువలను పటిష్టంగా వేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో బాగంగా ఏల్చూరు గ్రామంలో రూ. 40 లక్షల ఎం.జీ.ఎన్.ఆర్.ఇ.జీ.యస్ నిధులతో నూతనంగా చేపడుతున్న అంతర్గత సిమెంట్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ గాలివానకు కొట్టుకుపోయేటట్టుగా వేయవద్దని 100 అడుగులు తక్కువైనా సరే సిమెంట్ రోడ్డును పటిష్టంగా వేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతలో లోపం లేకుండా సైడ్ కాలువలను నిర్మించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య, తాగునీటి, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ సెక్రటరీ, సిబ్బందికి, 3 అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని ఎమ్మార్వోకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే గ్రామంలో హార్ట్ ప్రాబ్లమ్‌తో బాధపడుతున్న చిన్నారిని చూసి చలించిపోయిన మంత్రిగారు వెంటనే ఆపరేషన్ చేయిస్తానని వారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో పంచాయితీ బిల్డింగులకు ఆ ప్రభుత్వ రంగును వేశారని హైకోర్టు మొట్టికాయలు వేసిన, ప్రస్తుత పాలకులు అదేవిధంగా ప్రవర్తించటం ప్రజల ధనాన్ని వృధా చేయడమే. ఈ కార్యక్రమంలో ఏవి విజయలక్ష్మి గారు ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ బాపట్ల, (పీడీ డ్వామా),ఎల్ ప్రభాకర రావు గారు జిల్లా పంచాయతీ అధికారి బాపట్ల,దేవరకొండ అఖిల రెవెన్యూ డివిజనల్ అధికారి చీరాలహరే రామకృష్ణ గారు సూపరింటెండెంట్ ఇంజనీర్ పంచాయత్ రాజ్ బాపట్లరవి బాబు గారు తహసిల్దార్ ఎన్ శివరామ ప్రసాద్ ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి, నాగేశ్వర రావు గారు అసిస్టెంట్ ఇంజనీర్,సురేష్ గారు ఏపీఓ ఎంజిఎన్ ఆర్ఇజిఎస్,గ్రామ టిడిపి నాయకులు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.: పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి

**ఎమ్మెల్యే గళ్ళ మాధవి చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ**



గుంటూరు : అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) గుంటూరు నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు కృషి చేస్తున్న నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, వారి సేవలు వెలకట్టలేనివని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు. సోమవారం 23వ డివిజన్ నగరంపాలెం నందు ఆడిటర్ గోపికృష్ణ ఆధ్వర్యంలో మహిళా శానిటరీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి,దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు కరోనాలో ప్రాణాలను లెక్క చేయకుండా వీధులు శుభ్రం చేశారన్నారు. నగర పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కార్మికులకు సూచించారు. కార్మికులు పారిశుధ్య పనులు చేస్తూ తీవ్రమైన దుర్గంధాల నుంచి ప్రజలను కాపాడుతూ విశిష్ట సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. దాతృత్వముతో ముందుకు వచ్చి కార్మికులకు దుస్తులు పంపిణి చేసిన ఆడిటర్ గోపికృష్ణను అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శనకాయల అరుణ, సాధు రాజేష్, లామ్ వర్ధన్ రావు, దళవాయి కిషోర్, గంటా పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

**టీడీపీ యువ నాయకులు రామకృష్ణ రెడ్డి**



మంత్రాలయం :అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక) గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేసుకొని ప్రజలకు మెరుగైన పాలన అందిద్దామని మంత్రాలయం టీడీపీ యువ నాయకులు మాధవరం ఎన్. రామకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చిలకలడోణ , కల్లుదేవకుంట గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమ ముఖ్య అతిథిగా విచ్చేసారు. చిలకలడోణ గ్రామంలోని బిసి కాలనీ , ఎస్సీ కాలనీలో రూ. 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మండల పంచాయతీ ఏఈ మల్లయ్య , ఎంపిడివో శోభరాణితో కలిసి భూమి పూజ చేశారు. అలాగే కల్లుదేవకుంట గ్రామంలో రూ. 10 లక్షల రూపాయలతో రెండు సీసీ రోడ్లుకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఆర్డీవో ప్రభావతి , పంచాయతీ సెక్రటరీ బాష , నాయకులు వరదరాజు , అశోక్ రెడ్డి ,బావిగడ్డ రాఘన్న , మల్లయ్య, చాపల నాగేష్ , తదితరులు ఉన్నారు.

# దేవాలయాలలో ఒక నామినేటెడ్ పోస్ట్ విశ్వబ్రాహ్మణులకు కేటాయించేలా చట్టం చేయాలి

**విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు.**



గుంటూరు : అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) రాష్ట్రంలోని ప్రతి హిందూ దేవాలయాల్లో కచ్చితంగా ఒక నామినేటెడ్ పోస్టును విశ్వబ్రాహ్మణులకు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం జరుగనున్న రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ మీటింగ్ నందు రాష్ట్రంలో ప్రతి దేవాలయంలో బ్రాహ్మణులకు రెండు నామినేటెడ్ పోస్ట్ లు కేటాయించేలా చట్టం చేయాలని మంత్రి వర్గ తీర్మానం చేయనున్నది దీనిని విశ్వబ్రాహ్మణ సంఘీయులుగా స్వాగతిస్తున్నామన్నారు. కానీ దేవాలయ నిర్మాణ కర్త స్థపతి, దేవాలయ నిర్మాణంలో భాగస్వాములైన విశ్వబ్రాహ్మణులను విస్మరించడం తగదు అని అన్నారు. గతంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాయిబ్రాహ్మణులకు దేవాలయాలలో ఒక నామినేట్ పోస్ట్ కేటాయిస్తూ జో.ఓ. జారీ చేసిన సందర్భంగా ఎన్ని సార్లు విశ్వబ్రాహ్మణులకు కూడా ఒకటి కేటాయించేలా మంత్రి వర్గ తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టి కారణంగా ఈ ఎన్నికలలో కూటమి పార్టీలకి రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు మద్దతుగా నిలబడి ప్రభుత్వం ఏర్పడటానికి కారణమయ్యారని తెలియజేసారు. ఈ దేశంలో మన చారిత్రక వారసత్వాన్ని లెక్కగట్టేది కేవలం దేవాలయాలను చూసిమాత్రమే అని అటువంటి దేవాలయంలో గర్భాలయ మూలమూర్తిని తయారు చేసే శిల్పి విశ్వబ్రాహ్మణులు, దేవాలయాన్ని నిర్మించేది విశ్వబ్రాహ్మణులు, స్వామి, అమ్మ వార్ల అలంకరణ కోసం మకరతోరణాది, స్వర్ణాభరణాలు చేసేది విశ్వబ్రాహ్మణులు, అదే దేవాలయ సింహద్వార, ధ్వజస్తంభ, ధారురథాన్ని చేసి జాతిలో దైవిక శక్తిని ప్రజ్వలించేసేది విశ్వబ్రాహ్మణులు, చివరికి అదే దేవాలయ రక్షణకు ఉక్కుతో కూడిన కటకటాల తయారు చేసేది విశ్వబ్రాహ్మణులు అటువంటి వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. ముఖ్యంగా గుడిలో భగవంతుని ఆశీస్సులు అందించే పూజారి చేతిలో శఠారి చేసింది ఇదే విశ్వబ్రాహ్మణులని ప్రభుత్వం గుర్తెరగాలని ఈ సందర్భంగా తెలియజేసారు. విశ్వబ్రాహ్మణులు లేని దేవాలయాలను, సమాజాన్ని ఊహించుకోవడం కష్టమని మా మీద ఆధారపడిన వారికి ఇలా ప్రాధాన్యతనిస్తూ విశ్వబ్రాహ్మణులను పక్కనపెట్టే ధోరణి మానుకోవాలని ఇప్పటికైనా నూతన కూటమి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు హిందూ దేవాలయాల్లో ఒక నామినేటెడ్ పోస్ట్ కేటాయించే విధంగా ప్రత్యేక చట్టం తీసుకువచ్చి విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పావులూరి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అంగలకుదురు సుశీల, రాష్ట్ర సెక్రటరీ కొలగాని నంద వీర ప్రసాద్, పెంటా కిరణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి, బ్రహ్మముడి కోటేశ్వరరావు, గుంటూరు నగర అధ్యక్షులు అత్తలూరు వీర బ్రహ్మాచార్యులు గుంటూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి కదిరి ఈశ్వర చారి, సాధికారదా కమిటీ టౌన్ అధ్యక్షులు జంపని నాగేశ్వరరావు, పార్లమెంటరీ కమిటీ సాధికార కమిటీ అధ్యక్షులు పామర్తి మోహన్ రావు విగ్రహ కమిటి, ముంజం పల్లి నాగరాజ కుమారి,, శివ కుమార్, హనుమంతు రావు, మేడూరి శివ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ నర్సింగ్ హెూంలపై చర్యలు తీసుకోవాలి



ఎమ్మిగనూరు. అక్టోబర్ 14 (ఆంధ్ర పత్రిక) గర్భిణీల సాధారణ కాన్పులకు అవకాశం వున్న కాసులుకు కక్కుతి పడి సీజిరిన్ కాన్పులకు పాల్పడిన ప్రవేట్ నర్సింగ్ హెూం లపై చర్యలు తీసుకోవాలని మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వాణిమ్మ. యు. ఈరమ్మ పేర్కొన్నారు. సోమవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం నందు తాహశీల్దార్ శేషఫణి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న సునీత నర్సింగ్ హెూమ్,రేఖా నర్సింగ్ హెూమ్,శిల్పా నర్సింగ్ హెూమ్,శక్తి నర్సింగ్ హెూమ్, తదితర ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ ల సీజిరిన్ కాన్పుల పేరుతో ప్రజలతో ముక్కుపిండి కాసులు వసూలు చేస్తున్నా నర్సింగ్ హెూమ్ ల గుర్తింపు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రవేట్ నర్సింగ్ హెూమ్ లు విలవలను విడనాడి ధనర్జానే ధ్యేయంగా కాన్పుకు వచ్చే గర్భిణీ మహిళలను నిలుపుదోపిడి చేస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. కాన్పు లకు వచ్చే మహిళలకు సాధారణ కాన్పుకు అవకాశం ఉన్న నర్సింగ్ హెూం లు నష్టాలకు వాటిల్లే ప్రమాదం ఉంటుందని తప్పని పరిస్థితుల్లో కాసుల కోసం కడుపు కోతలకు పాల్పడుతున్నారు. సిజరిన్ కాన్పుకు ముందు మత్తు ఇంజక్షన్ కు 2,000. సిజరిన్ కాన్పు కిట్టు 3000 నుండి 5000 రూపాయలు దీంతోపాటు బిడ్డ అడ్డం తిరిగిందని చెప్పి అదనంగా 10 వేల రూపాయలు చివరికి సిజరిన్ ఫీజు 30 వేల రూపాయలను ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ లు కాన్పులకు వచ్చే మహిళల దగ్గర ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా దోపిడీలకు పాల్పడుతున్నా ఉన్నత వైద్యాధికారులు దున్నపోతు మీద వర్షం కురిసే పద్ధతిలోవ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నర్సింగ్ హెూమ్ లు ఇచ్చే చేతివాటం ప్రదర్శించడం వల్ల పరివేక్షణకు కనుమరుగై కనీసం ప్రవేట్ నర్సింగ్ హెూం లపై కన్నెత్తి చూడడం లేదన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ ల కాసుల దోపిడీలను కట్టడి చేసేందుకు దృష్టి సారించి మహిళలకు సాధారణ కాన్పులు చేసేందుకు వైద్యులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ ల ముందు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలుచేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలునాగవేణి,ఈరమ్మ,వెంకటలక్ష్మి, సరోజ తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ కవర్లు అమ్మకదార్లపై అపరాధ రుసుం



ఎమ్మిగనూరు. అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) పట్టణంలోని ప్రధాన కూడలిలో వున్న దుకాణాలను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణా దారులపై సుమా రుగా రూ 10000 లు అపరాధ రుసుం విధించడం జరిగింది. ఈ సందర్భంగా డి ఈ ఈ నీరజా. ఏఈ శరత్ చంద్ర. మదన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# దీక్ష శిబిరాన్ని సందర్శించిన తహసీల్దార్



ఎమ్మిగనూరు. అక్టోబర్ 14 (ఆంధ్ర పత్రిక) జరిగిన ఘటనపై దీక్ష చేపట్టిన బాధితరాలు హరిజన గోవిందమ్మ ఆరోగ్య స్థితిగతులు గురించి తెలుకొనేందుకు సోమవారం తహసీల్దార్ శేషఫణి దీక్ష శిబిరాన్ని సందర్శించారు. అనంతరం తాహశీల్దార్ బాధితరాలు హరిజన గోవిందమ్మ ను ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితరాలు మాట్లాడుతూ నేను బ్రతికున్నది కేవలం న్యాయం బ్రతకాలని జిల్లా యంత్రాంగం సమన్యయంగా చూడాలని దృఢ సంకల్పంతో బ్రతికున్నాను మీరు నాకు అండగా నిలవాలని తాహశీల్దార్ ను కోరారు. కల్లుకుంట గ్రామంలోవందలాదిమంది బీసీ కులస్తులులి నన్ను వివస్త్రను చేసి గ్రామ నడివీధుల్లో తిప్పుతూ బీసీ కాలనీలో కరెంటు స్తంభానికి కొట్టివేసి నన్ను మానభంగం చేసి నాపై పెట్రోల్ పోసి కాల్చి చంపాలని పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ఇంత అమానవీయ ఘటన జరిగిన జిల్లా యంత్రాంగం నన్ను పట్టించుకోకుండా కనీసం గ్రామంలోకి వచ్చి పీస్ కమిటీ ఏర్పాటు చేయలేదని, నేను ఇచ్చిన పేర్లను ఎఫ్ఐఆర్లో నమోదు చేయలేదని కన్నీరుమున్నీరయ్యారు. నాకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదన్నారు.

# సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలి



ఎమ్మిగనూరు. అక్టోబర్ 14 (ఆంధ్ర పత్రిక) జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారము తాసిల్దార్ శ్రీమతి ఏం అరుణ కుమారి మండలంలోని వనదుర్గాపురం మరియు మణిపురం ఎస్టీ కాలనీలో సోమవారం సాయంకాలం పర్యటించి భారీ వర్షాల కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యానాదులకు వివరించారు అత్యవసర పరిస్థితుల్లో పూరెలను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఎస్టీలకు తెలియజేశారు ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే తన నెంబర్ కి కాల్ చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది అని తాసిల్దారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు సర్వేయర్ గణేష్ విఆర్వోలు పవన్ కుమార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# ఎపికి కేంద్రం శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

రిజల్ట్ కేంద్రం కేటాయింపుల్లో కనిపిస్తోంది. తాజాగా రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్రం భారీ నిధులను విడుదల చేసింది. మొత్తం రూ. 988.773 కోట్లు రాష్ట్రంలోని పంచాయతీలకు అందించాయి. ఈ నిధులు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ద్వారా విడుదల చేయబడ్డాయి. అన్‌టైడ్ గ్రాంట్ కింద రూ. 395.5091 కోట్లు, టైడ్ గ్రాంట్ కింద రూ. 593.2639 కోట్ల నిధులకు కేంద్రం ఏపీకి కేటాయించింది. ఈ నిధులు రాష్ట్రంలోని 9 జెడ్పీలు, 615 మండల పంచాయతీలు, 12,853 గ్రామ పంచాయతీలకు వర్తిస్తాయి. అన్‌టైడ్ గ్రాంట్ వినియోగం: ఈ నిధులను స్థానిక అవసరాల కోసం వినియోగించుకోవచ్చు. కానీ జీతాలు లేదా పరిపాలన ఖర్చుల కోసం వినియోగించరాదు. వ్యవసాయం, గ్రామీణ గృహనిర్మాణం, పారిశుద్ధ్యం, విద్య వంటి అంశాల కోసం ఈ నిధులను వాడుకోవచ్చు. టైడ్ గ్రాంట్ వినియోగం: ఈ నిధులను నీటి యాజమాన్యం, వాననీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, మురికినీటి రీసైక్లింగ్ వంటి మౌలిక సదుపాయాల కోసం వినియోగించాలి. ఇదిలా ఉంటే, ఏపీ ప్రభుత్వం పల్లెపండగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. రూ. 4,500 కోట్ల నిధులతో 30,000 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.

# ఎపిలో మద్యం షాపుల కేటాయింపు..

(మొదటిపేజీ తరువాయి)

దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు చేసుకోగా, డ్రా తీసి షాపులు కేటాయించారు. దీంతో లిక్కర్ షాపుల కేటాయింపుపై, ఏపీ మద్యం పాలసీపై చంద్రబాబును టార్గెట్ చేసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల షాకింగ్ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ పనుల్లో రాజకీయ జోక్యం వద్దని చెప్పిన సీఎం చంద్రబాబు మద్యం సిండికేట్లను అరికట్టడంలో రాజకీయ చోద్యం చూస్తున్నారన్నారు వైఎస్ షర్మిల. ఎక్కడికక్కడే అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సిండికేట్లుగా ఏర్పడి మద్యం షాపులను దక్కించుకున్నారని తెలిసిందని వైఎస్ షర్మిల ఆరోపించారు. కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు దక్కాయంటే అసలేం జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు.మీ పారదర్శకత, నిష్పాక్షికత ఎంత గొప్పగా ఉందో అర్థం అవుతుందని చంద్రబాబును వైఎస్ షర్మిల టార్గెట్ చేశారు. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ సాగిందని షర్మిల విమర్శించారు. సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. ప్రాణాలు పోతాయని హెచ్చరికలు చేశారని వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.కూటమి నేతలకు కాదని పొరపాటున ఎవరికైనా లాటరి చిక్కితే, లైసెన్స్ ఇస్తారా ? లేక 30 శాతం కమీషన్ ఇస్తారా ? లేకుంటే చస్తారా ? అంటూ బెదిరించారని వైఎస్ షర్మిల ఆరోపించారు. మమ్మల్ని కాదని మద్యం ఎలా అమ్ముతారో చూస్తాం అంటూ బహిరంగంగానే సవాళ్లకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. సీఎం గారు! ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరికలు జారీ చేస్తే సరిపోతుందా? చర్యలు ఏవి ? అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.

# నిబంధనలు పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

కొల్లు రవీంద్ర విమర్శించారు. తయారీ నుంచి విక్రయాల వరకు అన్నీ ప్రభుత్వ అధీనంలోనే పెట్టుకున్నారని అన్నారు. సొంత బ్రాండ్లను ప్రమోట్ చేసుకొని దోపిడీ చేశారని దుయ్యబట్టారు. తాజాగా మద్యం విధానాలపై సబ్‌కమిటీ అధ్యయనం చేసి, తక్కువ ధరకు నాణ్యమైన మద్యం ఇచ్చేలా విధానం రూపొందించిందని అన్నారు. అన్ని మద్యం బ్రాండ్లను ప్రమోట్ చేసుకోవాలని చెప్పారు. 'ప్రభుత్వంపై నమ్మకంతోనే మద్యం దుకాణాల కేటాయిం పునకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. గుడికి, బడికి 100 మీటర్ల పరిధిలో మద్యం దుకాణాలు ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలిచ్చాం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటాం. అవసరమైతే ఆ దుకాణాలను మూసివేయిస్తాం. గత ప్రభుత్వంతో పోలిస్తే పోలీస్ వ్యవస్థ పటిష్ఠంగా తయారైంది. బెల్ట్ షాపులు నిర్వహిస్తే తీవ్ర చర్యలుంటాయని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# పొన్నవోలు పిటిషన్‌పై విచారణ..

(మొదటిపేజీ తరువాయి)

ఆయన పిటిషన్ వేశారు. సుదీర్ఘ వాదనల తర్వాత తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. సుధాకర్ రెడ్డికి భద్రత కల్పించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. దీంతో పొన్నవోలు పిటిషన్ను డిస్మిస్ చేసింది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం..

(మొదటిపేజీ తరువాయి)

టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాలువలు, చెరువులు, నీటి వనరుల వద్ద అలెర్ట్‌గా ఉండి, పర్యవేక్షణ ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్‌లు పంపి అలెర్ట్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్స్‌కు కాల్స్‌కు వెంటనే రెస్పాండ్ అవ్వాలన్నారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టింది. తీర ప్రాంత మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. దసరా సెలవులు ముగియడంతో ఏపీలో సోమవారం నుంచి పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. వర్షం కారణంగా పలు జిల్లాల్లో నేడూ సెలవు ప్రకటించారు. రానున్న 4 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం ఉందన్న వెదర్ డిపార్ట్‌మెంట్ వార్నింగ్‌తో సెలవులు పొడిగించే అవకాశం లేకపోలేదు. అలాగే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దుచేశారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే సోమశిల జలాసానికి నీరు వచ్చే అవకాశం ఉందని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు. ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే 0861-2331261, 7995576699, 1077 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. పెన్నా పరివాహక ప్రాంతాలను అప్రమత్తం చేశామని చెప్పారాయన. ఏపీలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలుంటాయని హెచ్చరించింది విశాఖ వాతావరణ విభాగం. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతుందని.. దక్షిణ కోస్తాలో అతి భారీ వర్షాలుంటాయని సూచించింది.

# మేం ఎపికి వెళ్లలేం..

**హైదరాబాద్,అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటా యిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

# ముగిసిన మద్యం లాటరీ విధానం

(మొదటిపేజీ తరువాయి)

ఈ దరకాస్తులకు సంబంధించిన లాటరీ విధానాన్ని సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అయింది. కాగా పూర్తి బందోబస్తు నడుమ నిర్వహించిన ఈ లాటరీ కొన్ని ప్రాంతాల్లో జాతరను తలపించింది. ఉదయం నుంచి నిరాటంకంగా జరిగి లాటరీ విధానం మధ్యాహ్నం 3 గంటల వరకు పూర్తి అయింది. కాగా డ్రాలో మద్యం షాప్ లైసెన్స్ (దుకాణం) దక్కించుకున్న వ్యాపారులు.. 24 గంటల్లో లైసెన్స్ ఫీజు చెల్లించాలనే నిబంధన విధించారు. దీంతో డ్రాలో షాపులు వచ్చిన వారు ప్రస్తుతం నగదు సమీకరణ పనిలోపడ్డారు. గత ప్రభుత్వం పాత మద్యం పాలసీని రద్దు చేసి కొత్త పాలసీ నీ తీసుకొచ్చింది. కాగా ఈ రోజు లక్కీ డ్రాలో షాప్ లు వచ్చిన వారు. 16 నుంచి కొత్త షాప్‌లో అమ్మకాలు జరుపుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఈ కొత్త మద్యం పాలసీ కాంఐంగా ప్రభుత్వానికి.. నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో రూ.1,797.64 కోట్ల మేర ఆదాయం సమకూరింది.

# బాణా సంచాపై ఢిల్లీ ప్రభుత్వం నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిషేధం జనవరి1, 2025 వరకు అమల్లో ఉండనున్నట్లు స్పష్టం చేసింది. దీపావళి నేపథ్యంలో బాణాసంచాపై నిషేధం విధించడం వరుసగా ఇది నాలుగోసారి. శీతాకాలంలో ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్య నివారణకు సుప్రంఈకోర్టు, ఎన్‌జిటి సూచనల మేరకు ఢిల్లీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# పల్లెల్లో వెలుగులు నిండాలి

(మొదటిపేజీ తరువాయి)

రూపాయల వ్యయంతో 30 వేల పనులు, 8 లక్షల కుటుంబాలకు ఉపాధి హామీ వందరోజుల పని దినాలు, 3 వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం, 25 వేల గోకులాల నిర్మాణం, 10 వేల ఎకరాల్లో నీటి సంరక్షణ కందకాలు తవ్వకం పనులకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఉపముఖ్యమంత్రి ఆవిష్కరించారు.కంకిపాడు గ్రామ పంచాయతీలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 95.15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 11 అంతర్గత సిమెంటు రహదారులు రెండు మినీ గోకులాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పునాదిపాడు గ్రామపంచాయతీలో 52 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 2 అంతర్గత రహదారుల నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.పునాదిపాడు గ్రామంలో 54 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని, చంద్రబాబు విజనరీ నేత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అందుకే ధృడ సంకల్పంతో ముందుకెళ్తున్నామని అన్నారు. అనుకున్న విజయాన్ని సాధించాం. రాష్ట్ర శ్రేయస్సు సంకల్పం బలంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధ్యమవుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె పండగ' వారోత్సవాలను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కృష్ణా జిల్లా కంకిపాడులో దీనికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా పవన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.95.15 లక్షలతో రోడ్లు, మినీ గోకులాలు, పునాదిపాడులో రూ.52 లక్షలతో 2 అంతర్గత రహదారులు, రూ.54 లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. మా ఆకాంక్ష అంతా ఒక్కటేనని, రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలి.. పల్లెల్లో వెలుగులు నిండాలి. ఇవన్నీ జరగాలంటే వైకాపా ప్రభుత్వం దిగిపోవాలని



గట్టిగా కృషి చేశాం అని వివరించారు. ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాం. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరిపాలన, సాంకేతికపరమైన ఆమోదం ఇచ్చాం. రూ.4,500 కోట్ల నిధులు విడుదల చేస్తున్నాం. పంచాయతీల్లో పనులపై డిస్‌ప్లే బోర్డులు ఉండాలి. దాపరికం లేకుండా అన్ని వివరాలు అందులో కనిపించాలి. మేం ఎంత పారదర్శకంగా ఉన్నా.. వ్యవస్థలో వ్యక్తులు కూడా బలంగా ఉండాలని పవన్ అన్నారు. నాలుగోదఫా ముఖ్య



మంత్రిగా ఉన్న చంద్రబాబు తనకు స్ఫూర్తి. అని, ఆయన అపారమైన అనుభవం రాష్ట్రానికి బలం అని పవన్ అన్నారు. నాయకుడి కష్టం, అనుభవం రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగించుకోకపోతే తప్పు చేసినవాళ్లం అవుతాం. అందుకే ఆరోజు కలిసి వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నా. అప్పుడు తీసుకున్న నిర్ణయం సరైనదేనని అనిపిస్తోంది. తెదేపా, భాజపా, జనసేన బలంగా నిలబడటం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, భాజపా నేతల బలం కూటమి ప్రభుత్వానికి మేలు చేకూర్చుతాయి. క్యాబినెట్ సహా అధికారులతో జరిగే సమావేశాల్లో చూస్తుంటా. వివిధ అంశాలపై చంద్రబాబు చాలా బలంగా మాట్లాడుతుంటారు. శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండలనే దానిపై దిశానిర్దేశం చేస్తుంటారు. కొన్ని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పంచాయతీరాజ్ శాఖ చాలా శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. కాకినాడలో ఓ ఐఎఫ్ఎస్ అధికారి మా పేరు చెప్పి డబ్బులు అడుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశించాను. ఈ ప్రభుత్వంలో అలాంటి వ్యక్తుల ప్రమేయం ఉండొద్దని స్పష్టంగా చెప్పాను. లంచాల ప్రభుత్వం కాదిది.. నిలబడే ప్రభుత్వం అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్, సంచాలకులు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి ఆర్ గంగాధర్ రావు, పెనమలూరు, గుడివాడ, పామర్రు, పెడన శాసనసభ్యులు బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్ పలువురు జిల్లా అధికారులు, కంకిపాడు ఎంపీపీ నెరసు రాజలక్ష్మి, సర్పంచు బాకి రమణ, పునాదిపాడు సర్పంచ్ ఎం.విజయకుమారి, బండి రామకృష్ణ తదితర అనధికారులు పాల్గొన్నారు.

# హెజ్బొల్లా భీకర దాడి..

## ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ దుర్మరణం?

**లెబనాన్,అక్టోబరు 14 :** ఏడాదిగా సాగుతున్న హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక మలుపు. ఇటీవలి కాలంలో హమాస్ ను వదిలేసి లెబనాన్ ఉగ్ర సంస్థ హెజ్బొల్లాను టార్గెట్ చేసిన ఇజ్రాయెల్ కు భారీ షాక్.. ఎవరూ ఊహించని విధంగా.. కనీసం కలలో కూడా తలచుకోని రీతిగా ఇజ్రాయెల్ కు ఎదురుదెబ్బ తగిలింది. అది కూడా ఏకంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) చీఫ్ మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే గనుక తీవ్ర పరిణామాలే ఉంటాయి. అమెరికా నుంచి శ్రీలంక వరకు



ప్రపంచంలో ఎన్నో దేశాలకు సైన్యాలు ఉండొచ్చు. కానీ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐపీఎఫ్) మాత్రం అత్యంత మేటి అని చెప్పక తప్పదు. చాలా చిన్న దేశానికి చెందినదే అయినా..ఐడీఎఫ్ చూపే తెగువ మామూలు స్థాయిలో ఉండదు. అయితే, తాజాగా ఐడీఎఫ్ చీఫ్ నే హతమార్చింది హెజ్బొల్లా అని అంటున్నారు. ఆ దేశంలోని బిన్యమిన ప్రాంతంలో ఉన్న సైనిక స్థావరమే లక్ష్యంగా హెజ్‌బొల్లా మానవ రహిత విమానాలు చేసిన దాడిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు చనిపోయారని, దాదాపు 67 మంది గాయపడినట్లు తెలుస్తోంది. అయితే, ఐడీఫ్ అధిపతి, లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహలేవి కూడా మృతుల్లో ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె సైతం దీనిని ప్రస్తావించడంతో గగ్గోలు రేగింది. ధ్రువీకరించిన (వెరిఫైడ్) ఎక్స్ ఖాతాల్లోనూ ఇదే ప్రచారమైంది. అయితే, కొద్దిసేపటి తర్వాత ఈ ప్రచారం తప్పంటూ జెరూసలెం పోస్టు కథనం ప్రచురించింది.హెజ్బొల్లా మానవ రహిత విమానాలు/డ్రోన్లు చేసిన దాడి ఇప్పటివరకు ఇజ్రాయెల్ పై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ ప్రదేశం ఐడీఎఫ్ గోలన్ బ్రిగేడ్ ట్రైనిస్ సెంటర్ లోని మెస్ గా చెబుతున్నారు. కాగా, డ్రోన్ల దండుగా రావడంతో ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఏం చేయలేకపోయినట్లు తెలుస్తోంది. ఐడీఎఫ్ ప్రతినిధి హగారీ మాత్రం.. యుద్ధంపై తమకు పూర్తిగా పట్టు ఉందని ప్రకటించారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మానవ రహిత విమానం ఎలా తప్పించుకొందో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.లక్షన్నర రాకెట్లు హెజ్బొల్లా సొంతం. అయితే, దాని దగ్గర ఉన్న మిర్సాద్-1 రకం చాలా కీలకంగా చెబుతారు. దీంతోనే తాజాగా దాడి చేసిందని తెలుస్తోంది. 3 వేల మీటర్ల ఎత్తు దాకా ఎగురుతూ 40 కేజీల పేలుడు పదార్థాలతో ఈ డ్రోన్ 120 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై గంటకు 370 కిలోమీటర్ల వేగంతో దాడి చేస్తుందట. ఇరాన్ సూసైడ్ డ్రోన్ మొహాజిర్-2 శ్రేణికి చెందినది మిర్సాద్-1.. హెజ్‌బొల్లా ప్రధాన డ్రోన్. రెండేళ్లుగా వాడుతోంది. ఉగ్ర సంస్థ భారీ సంఖ్యలో రాకెట్లతో కలిపి మిర్సాద్-1 డ్రోన్లను ప్రయోగించిందని.. అందుకే ఇజ్రాయెల్ అడ్డుకోలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను డ్రోన్లు తప్పించుకోవడం తొలిసారి అని ఇజ్రాయెల్ చెప్పింది. తమ డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ చనిపోతే ఇజ్రాయెల్ ప్రతీకారం ఎలా ఉంటుందో ఊహించలేం.. దీనికి అమెరికా కూడా తోడుగా వస్తుంది. అసలే ఇరాన్ పై రేపోమాపో దాడి చేసేలా, వారి అణు స్థావరాలను లక్ష్యం చేసుకునేలా ఉంది ఇజ్రాయెల్. ఈ క్రమంలో ఐడీఎఫ్ చీఫ్ మరణం వారిని విపరీతంగా రెచ్చగొట్టినట్లే అవుతుంది.

# దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘటన

## 16,17 తేదీల్లో చెన్నైలో విచారణ

**చెన్నై,అక్టోబర్ 14 :** ఈనెల 11న తమిళనాడులోని కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును మైసూరు- దర్భంగా ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ప్రమాదంలో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది. ఈ నెల 16, 17వ తేదీల్లో భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంపై చెన్నైలో రైల్వే ఉన్నతాధికారులు దర్యాప్తు చేయనున్నారని రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఘటనకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే ప్రజలు తమను సంప్రదించాలని దక్షిణ రైల్వే సోషల్ మీడియా వేదికగా ప్రకటన వెలువరించింది. రైలు ప్రమాదంపై అధికారులు భిన్న కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి కారణం సాంకేతిక లోపమా? సిగ్నలింగ్ వైఫల్యమా? కుట్ర కోణమా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఎవరి వద్ద అయినా ఆధారాలు ఉంటే..వాటితో పాటు చట్టబద్ధమైన విచారణకు హాజరు కావాలని కోరారు. కాగా ఈ కేసు విచారణ పార్క్ టౌన్‌లోని చెన్నై డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) కార్యాలయంలో రైల్వే భద్రత కమిషనర్ నేతృత్వంలో జరగనున్నట్లుగా వెల్లడించారు. మైసూరు నుంచి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదుగా బిహార్‌లోని దర్భాంగ వెళ్లాల్సిన భాగమతి ఎక్స్‌ప్రెస్ (12578) రైలు శుక్రవారం వేగంగా వచ్చి తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా కవరైపెట్టై రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును ఢీకొన్న విషయం తెలిసిందే. దీంతో 13 కోచ్‌లు పట్టాలు తప్పాయి. కొన్ని చెల్లాచెదురుగా పడిపోగా, మరికొన్ని ఒకదాని పైకి మరొకటి ఎక్కాయి. ఈ ప్రమాదంపై స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు తిరువళ్లూరు పోలీసులు నాలుగు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి ఎన్ఐఏతో సహా వివిధ ఏజెన్సీల బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.

# మోదీతో అతిషి భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిషి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధానిని ఢిల్లీ సీఎం కలుసుకున్నట్టు పీఎంఓ ఒక ట్వీట్‌లో ధ్రువీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియజేయలేదు. ప్రధానితో సమావేశమైనట్టు 'ఎక్స్' వేదకగా అతిషి తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కుంబకోణంలో ఐదు నెలల జైలు అనంతరం బెయిలుపై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయడంతో అతిషి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

# ఎపికి పెట్టుబడులు రావాలి!

(మొదటిపేజీ తరువాయి)

అభిప్రాయాలు, ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా వివిధ డ్రాఫ్ట్ పాలసీలను అధికారులు రూపొందించారు. ఎంప్లాయిమెంట్ ఫస్ట్ ( ఉద్యోగ కల్పన ప్రథమ లక్ష్యం) అనేదే ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడుదారులను ఆకర్షించి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు తీసుకురానున్నట్లు తెలిసింది. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్న ముఖ్యమంత్రి.. ఏ రాష్ట్రంతో పోల్చుకున్నా ఏపీ పారిశ్రామిక విధానం అత్యుత్తమంగా ఉండాలన్నారు.పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడులు పెట్టే విషయంలో ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలవాలన్నారు. వచ్చే క్యాబినెట్ ముందుకు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ నూతన పాలసీ, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలు తెచ్చేందుకు నిర్ణయించారు. పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్ మెంట్, డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేయాలన్నారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అడిషనల్‌గా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీ తీసుకురావాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తద్వారా ఆయా సంస్థలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెంటివ్స్ దక్కుతాయని ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందన్నారు. త్వరితగతిన ఉపాధి, ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహదం చేస్తాయన్నారు. ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను, విధివిధానాలను సమగ్రంగా స్టడీ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్‌తో ఎంఎస్ఎంఈ పాలసీ ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రత్యేక హబ్ తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నారు. స్కిల్స్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో హబ్‌కు అనుబంధంగా సెంటర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో సెంటర్‌కు ఒక్కో మల్టీనేషనల్ కంపెనీ మెంటార్‌గా ఉండేలా ప్రతిపాదనలు చేయాలన్నారు. ఆక్వా, ఫౌల్ట్రీ రంగంలో వచ్చిన విధంగా ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఫలితాలు వచ్చే విధానాలపై చర్చించారు. ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5 శాతం ఇన్సెంటివ్ వచ్చేలా ప్రతిపాదనలు చేయాలన్నారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపైనా చర్చించారు. మరింత కసరత్తు తరువాత క్యాబినెట్ ముందుకు ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ రావాలన్నారు.

# ట్రంప్‌పై మరోమారు హత్యాయత్నం

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో ఓ వ్యక్తి రెండు గన్‌లతో సంచరిస్తున్నట్లుగా తమకు సమాచారం అందిందని సీక్రెట్ సర్వీసెస్ పేర్కొన్నాయి. నింది తుడిని అదుపులోకి తీసుకున్నామని, అతడిని లాస్‌వెగాస్‌కు చెందిన వేం మిల్లర్(49)గా గుర్తించామని పోలీసులు పోలీసులు పేర్కొన్నారు. అయితే ట్రంప్‌నకు, ర్యాలీకి హాజరైన వారికి గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని వెల్లడించారు. నిందితుడు నకిలీ ప్రెస్‌కార్డు, ఎంట్రీ పాస్‌తో ర్యాలీ వేదికకు సమీపంలో లోడ్ చేసిన షాట్‌గన్, హ్యాండ్‌గన్, హై కెపాసిటీ గల మ్యాగజైన్‌తో తిరుగుతుండగా, అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే మితవాద సంస్థలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సీక్రెట్ సర్వీసెస్ సహాయంతో ట్రంప్‌పై జరగబోయే మరో హత్యాయత్నాన్ని ఆపగలిగామని అన్నారు. రివర్‌సైడ్ కౌంటీ షెరీఫ్ డిపార్ట్‌మెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు శనివారమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడని, అతడి వాహనానికి కూడా రిజిస్ట్రేషన్ లేదని పేర్కొన్నారు. కారులో మందుగుండు సామగ్రి, తుపాకులు లభించాయన్నారు. నకిలీ పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ సైతం ఉండటం తో హత్య అనంతరం విదేశాలకు పారిపోవడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే విచారణలో భాగంగా నిందితుడు మాట్లాడుతూ.. తనపై వస్తున్న ఆరోపణలను కొట్టిపడేశాడు. తాను ట్రంప్‌నకు మద్దతుదారుడినని పేర్కొన్నాడు. తన వద్ద ఉన్న ఆయుధాలను 2022లో వ్యక్తిగత రక్షణ కోసం కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. వాటిని తీసుకొని బట్లర్ ప్రాంతం మీదుగా వెళ్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి, బలవంతంగా తన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని నిందితుడు ఆరోపించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు పలుమార్లు హత్యాయత్నానికి పాల్పడ్డారు. గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. మరోసారి వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌పై హత్యాయత్నం చోటుచేసుకుంది.ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు

- 113 దుకాణాలకు దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తయిన లాటరీ ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన






**విజయవాడ, అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక)** : ఎన్‌టీఆర్ జిల్లా పరిధిలో 113 ప్రైవేటు మద్యం దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి, విజయవంతంగా పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు.రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ, గురునానక్ కాలనీ ఎన్ఏసీ కళ్యాణమండపంలో నూతన మద్యం విధానానికి (2024-26) సంబంధించి లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ జరిగింది.ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా 113 మద్యం షాపులకు 5,825 మంది దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, పటిష్ట ప్రణాళికతో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గెజిట్ సీరియల్ నంబరు ప్రకారం లాటరీ ద్వారా దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా దుకాణాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాస్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు ఒక బృందంగా, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిస్టిలరీస్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి.స్వాతి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్‌వీ రామశివ మరో బృందంగా లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు వివరించారు. రెండు హాళ్లలో వీడియోగ్రఫీ, సీసీ టీవీ కెమెరాల నిఘా మధ్య షాపుల వారీగా లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు.పోలీస్, ట్రాఫిక్‌తో పాటు వివిధ శాఖల సమన్వయంతో ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా పూర్తిచేసినట్లు కలెక్టర్ సృజన వివరించారు.

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి

# పవిత్రోత్సవాలు



**తిరుమల, అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక)** : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 28 నుండి 30వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి.ఇందులో భాగంగా అక్టోబరు 27వ తేదీన ఉదయం 9 గంటలకు ఆచార్య రుత్విక్‌వరణం, సాయంత్రం 6 గంటలకు మత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణంతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. పవిత్రోత్సవాల్లో మొదటిరోజైన అక్టోబరు 28వ తేదీన ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్రప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రెండో రోజు అక్టోబరు 29వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 30వ తేదీ రాత్రి 7 గంటలకు పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక ఇటువంటి దోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో వేదపఠనం, ఆలయశుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

### తిరుమలలో ముందస్తు జాగ్రత్తలపై అధికారుల సమీక్ష

### విఐపి సిఫారసు లేఖలు ఆమోదించరాదని నిర్ణయం

**తిరుమల,అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక):** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. స్వామి దర్శనానికి చేరుకున్న భక్తులకు త్వరగా దర్శనం కల్పించేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో విఐపి సిఫార్సు లేఖలను ఆమోదించరాదని ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయించారు. అలాగే విపత్తు నిర్వహణ ప్రణాళికపై తితిదే అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఈవో శ్యామలరావు వర్చువల్ విధానంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రాగల 36 గంటల్లో భారీ వర్ష సూచనపై సమావేశంలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో తితిదే జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా శ్రీవారి ఆలయంలో 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 15న సిఫార్సు లేఖలు అనుమతించకూడదని, అలాగే భక్తుల భద్రత దృష్ట్యా బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఈవో ప్రకటించారు. అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఈవో సూచించారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో తితిదే 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిం దన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ ప్రణాళిక మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు చెప్పారు. ఈవో స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈవో ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. విద్యుత్ అంతరాయం ఏర్పడితే జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలి. ఐటీ విభాగం వారు భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల తయారీ కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్సులను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలి. ఇంజనీరింగ్ విభాగం వారు డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలి. ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వేగంగా స్పందించేందుకు అగ్ని మాపక సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, తితిదే సోషల్ విరీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని అధికారులను ఈవో ఆదేశించారు.

# ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు

### అందుబాటులోకి 108 కొత్త ఇసుక రీచ్‌లు
### నదుల్లో ఉధృతి దృష్ట్యా తొలివిడత వినియోగంలోకి 40 ఇసుక రీచ్‌లు
### నదీ తీర ప్రాంతాల్లో కొత్త ఇసుక రీచ్‌ల గుర్తింపు
### ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ, అక్టోబరు 14 (ఆంధ్రపత్రిక)** : గత ప్రభుత్వ తప్పిదాల వల్లే ప్రస్తుతం ఇసుక లభ్యత సంక్లిష్టమైందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఇసుకపై జగన్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించడమేనని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఇసుక అందుబాటు వివరాలు ఎప్పుడైనా ప్రకటించారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇసుక విధానంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఏపీఎండీసీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 16 నుంచి 108 ఇసుక రీచ్‌లు తెరవాలని నిర్ణయించామని తెలిపారు. నదుల్లో ఉధృతి దృష్ట్యా తొలివిడత వినియోగంలోకి 40 ఇసుక రీచ్‌లు తీసుకొస్తామన్నారు. పట్టా భూముల్లో ఉన్న ఇసుక కూడా అందుబాటులోకి తెస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. జిల్లా కమిటీలు నిర్ణయించిన ధరకు పట్టా భూముల్లోని ఇసుక పొందవచ్చన్నారు. నదీ తీర ప్రాంతాల్లో కొత్త ఇసుక రీచ్‌లు ఉంటే గుర్తింపు ఇస్తామన్నారు. అలాగే కొత్త ఇసుక రీచ్‌లపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. 1-2 నెలల్లో రాష్ట్రమంతటా ఉచిత ఇసుక విధానం తీసుకొస్తామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఇసుక విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నిబంధనలు ఉల్లంఘించిన 40 వాహనాలు జప్తు చేసినట్లు గుర్తుచేశారు. ఇసుక కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చని తెలిపారు.ఇసుక రీచ్‌ల నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక పొందవచ్చన్నారు. రోబో శాండ్‌పై త్వరలో విధానం రూపొందిస్తామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇసుక నిల్వలన్నింటిని ప్రభుత్వం అధీనంలోకి తీసుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వం వచ్చే నాటికి రాష్ట్రంలో అందుబాటులో 35 లక్షల టన్నుల ఇసుక ఉందన్నారు. ఇప్పటివరకూ 30 లక్షల టన్నుల ఇసుక వినియోగదారులకు అందించామన్నారు. ప్రస్తుతం ఇసుక తవ్వకం, వెలికితీత, ర్యాంప్ నిర్మాణం, సీనరేజ్ పన్ను మాత్రమే వసూలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మద్యం దుకాణాల ద్వారా రూ.30 వేల కోట్లు ఆదాయం అంచనా వేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కంటే 10-15 శాతం అదనపు ఆదాయం అంచనా వేశామన్నారు.

#### గత ప్రభుత్వం మద్యం విధానాన్ని భ్రష్టుపట్టించింది : మంత్రి కొల్లు రవీంద్ర

తయారీ నుంచి విక్రయాల వరకు గత ప్రభుత్వం మద్యం విధానాన్ని ప్రభుత్వ అధీనంలోనే పెట్టుకుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సొంత బ్రాండ్లను ప్రమోట్ చేసుకొని దోపిడీ చేశారని దుయ్యబట్టారు. తాజాగా మద్యం విధానాలపై సబ్‌కమిటీ అధ్యయనం చేసి, తక్కువ ధరకు నాణ్యమైన మద్యం ఇచ్చేలా విధానం రూపొందించిందని అన్నారు. అన్ని మద్యం బ్రాండ్లను ప్రమోట్ చేసుకోవాలని చెప్పారు. "ప్రభుత్వంపై నమ్మకంతోనే మద్యం దుకాణాల కేటాయింపునకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. గుడికి, బడికి 100 మీటర్ల పరిధిలో మద్యం దుకాణాలు ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలిచ్చాం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఆ దుకాణాలను మూసివేయిస్తాం. గత ప్రభుత్వంతో పోలిస్తే పోలీస్ వ్యవస్థ పటిష్ఠంగా తయారైంది. బెల్ట్ షాపులు నిర్వహిస్తే తీవ్ర చర్యలుంటాయి" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గనులు, ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్, అబ్కారీ శాఖ సంచాలకులు నిశాంత్ కుమార్ పాల్గొన్నారు.












## సోమవారం కూడా ఇంద్రకీలాద్రిపై కిక్కిరిసిన భవానీలు



Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com